

16వ పేజీలో..


## పారదర్శకంగా ఉపాధి పథకాన్ని నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 13, ఆగష్టు 2025 16 పేజీలు



# అధికార యంత్రాంగం.. అప్రమత్తంగా ఉండాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

అధిక వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాదు లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో భారీ వర్షాల సూచన నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల అధికారులు, సిబ్బంది ప్రజలు రానున్న 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల కారణంగా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగడానికి వీలు లేదని చెప్పారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి తక్షణమే సెలవులన్నింటిని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు.

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త ఆగస్టు 12





2 లో..

కాక రేపుతున్న పరిణామాలు

మంత్రి పదవి కోసం ఎవరి కాళ్లు మొక్కను

దిగజారి బతకడం నాకు చేతకాదు

మంత్రి పదవిని అడుక్కున్న స్థితిలో నేను లేను

మంత్రి పదవి దక్కకపోవడంతో రగిలిపోతున్న రాజగోపాల్ రెడ్డి

మాట ఇచ్చి తప్పరంటూ అసహనం

మళ్లీ ఏ త్యాగానికైనా సిద్ధం






# టార్గెట్ రేవంత్

## మరోసారి సంచలన బాంబు పేల్చిన కోమటిరెడ్డి

**భువనగిరి, ప్రభాతవార్త:** మంత్రి పదవి దక్కకపోవడంతో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో రగిలి పోతున్నారు. ఇటీవల రాజగోపాల్ రెడ్డి వరుస కామెంట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వరసగా పరోక్ష కామెంట్లు చేస్తున్నడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆసక్తికరమైన రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. .ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి తానే పదేళ్ళ పాటు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కౌంటర్ ఇచ్చాను మాట తక్కువచేసి పని ఎక్కువ చేయాలంటూ సీఎం ఉద్దేశించి మాట్లాడిన కామెంట్స్ జిల్లాలో ఆ టాపిక్ గా మారాయి. నన్ను పార్టీలకు తీసుకున్నప్పుడు మేము అన్నదమ్ముల్ల ఉన్న మాట తెలియదా, నాకు ఐ కమాండ్ మంత్రి పదవి ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్య నేతనే కావాలని అడ్డుకుంటున్నారని ,పరోక్షంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి

2 లో..

# అక్రమాలకు అడ్డుకట్ట



2 లో..

ఇకేవైసీ విధానము అమలుకు చర్యలు

హాజరు నమోదులో అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించిన ప్రభుత్వం

కూలీల వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

ఇంకుడు గుంతల నిర్మాణం పై అవగాహన

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)** గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు వేసవిలో పనులు కల్పించేందుకు గాను 2005 లో అప్పటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. వేసవిలో 100 రోజులు పని కల్పించేలా నిర్ణయించింది. అర్హులైన



16వ పేజీలో..

అన్నదమ్ములం ఇద్దరం సమర్థులమే..

## ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి

ఇద్దరు అన్నదమ్ములం ఉన్నామని పార్టీలోకి తీసుకొని హామీ ఇచ్చినప్పుడు తెలియదా..?

## టార్గెట్ రేవంత్

### (మొదటి పేజీ తరువాయి..)

కామెంట్లు చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం సాగుతుంది. ప్రతిపక్షాలను తిట్టడం సీఎం రేవంత్ రెడ్డి మానేసి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సమయం కేటాయించాలని మునుగోడు ఎమ్మెల్యే ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఒక మీడియా ఛానల్ ఇంటర్వ్యూలో రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సైతం రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని అధిష్టానం హామీ ఇచ్చిన మాట వాస్తవమేనని, సమీకరణలతోనే మంత్రి పదవి ఇవ్వలేకపోయామని కుండ బద్దలు కొడుతూ స్పష్టమైన ప్రకటన చేయడంతో రాజగోపాల్ రెడ్డి డిమాండ్ కు కొండంత బలం చేకూరినట్లు అయింది. మాట ఇచ్చి తప్పరంటూ అసహనంలో ఉన్న రాజగోపాల్ రెడ్డి ఆవేదన, తన అక్రోసాన్ని రోజుకో రూపంలో వెళ్లగక్కుతుండడంతో ప్రస్తుతం జిల్లాలో సంచలనం సృష్టిస్తున్నట్లు కనిపిస్తుంది. ప్రజల ఆకాంక్ష నెరవేరేలా పాలన సాగాలని, ప్రజల్లో అసంతృప్తి పెరగకుండా చూసుకోవాల్సి న బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి పై ఉందన్నారు మనసు ఉంటే మార్గం ఉందని ,ఖమ్మం జిల్లాలో 9 ఎమ్మెల్యే స్థానాలకు గెలిస్తే అక్కడ ముగ్గురికి మంత్రి పదవులు ఇస్తే లేని అభ్యంతరం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే ముగ్గురికి మంత్రి పదవులు ఆశిస్తే వచ్చిన తప్పేంటని పరోక్షంగా సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశించి రాజగోపాల్ రెడ్డి చేసిన కామెంట్లు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ నీ అంశంగా మారింది.మంత్రి పదవి ఇస్తారా.. ఇవ్వరా అది మీ ఇష్టం. నేనుతెలంగాణ రాష్ట్ర క్రియాశీల ఉద్యమంలోచురుగ్గాపాల్గొన్న ,పార్టీలో సీనియర్నాయకుడిగా ఉన్నాను. వేరే పార్టీ నుంచి వచ్చిన వాళ్లకు,నాకంటే జూనియర్ల కు పదవులు ఇచ్చారు. నేను ఎవరి కాళ్లుమొక్కిపదవితెచ్చుకోవాలనుకోవట్లేదు. మనసు దిగజార్చుకొని బతకడం నాకు తెలియదు.మునుగోడు ప్రజల కోసం ఎంత దూరమైనా ప్రయాణం చేస్తా.మళ్లీ ఏ త్యాగానికైనా సిద్ధం. ఎంత దూరంఅయినాపోతా.అవసరమైతే గతంలోలాగా మరోసారి ప్రభుత్వం మునుగోడుప్రజల కాళ్ల వద్దకు వచ్చేలా రాజీనామాకు సిద్ధం. మునుగోడుప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయను" అనికోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.

## యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### (మొదటి పేజీ తరువాయి..)

వర్షాల సందర్భంగా తక్షణ సమాచారం కోసం అన్ని జిల్లా కేంద్రాలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని, హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ను ముందే గుర్తించి అక్కడి నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైనచోట సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలు తాగునీరు, వసతి, భోజనానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కంట్రోల్ రూమ్ లను అప్రమత్తం చేసి 24 గంటలు పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు విపత్తు పరిస్థితులలో వారి వద్ద ఉండే విపత్తు నిర్వహణ నిధులను వినియోగించాలని, ప్రజలకు సహాయం చేయడానికి వెనకాడవద్దని అన్నారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా విద్యుత్తు అంతరాయం ఏర్పడినా, ట్రాన్స్ఫార్మర్స్, లైన్లు పనిచేయకపోయినా తక్షణమే పునరుద్ధరించేలా మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచాలన్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా తాగునీటి శాఖ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అత్యధిక వర్షపాతం కురిసేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఆయా జిల్లా కలెక్టర్లు ముందే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకుగాను ఆ జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు మందులు, చికిత్సలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా పోలీస్ క్షేత్రస్థాయిలో పనిచేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు ప్రజలకు ఎఫ్ఎం రేడియో ద్వారా అలెర్ట్ లు ఇవ్వాలని, టీవీ, మీడియా ద్వారా సమన్వయం చేసుకోవాలన్నారు. ఎవరైనా ప్రజలను భయపెట్టే తప్పుడు వార్తలు రాస్తే తగు చర్య తీసుకునే విధంగా ఉండాలని, అంతేకాక సరైన సమాచారం ఎప్పటికప్పుడు మీడియాకు అందించేలా చూడాలని సమాచార శాఖను ఆదేశించారు .నీటిపారుదల శాఖ ఆయా ప్రాజెక్టుల వద్ద ఇరిగేషన్ ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో సమాచారం ఇవ్వాలన్నారు. సాధ్యమైనంతవరకు ప్రజలు భారీ వర్షాలలో ఇండ్ల నుండి బయటికి రాకుండా ఉండాలని కోరారు. అవసరమైతే పాఠశాలలు, కళాశాలలు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించే విధంగా విద్యాశాఖ తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఐటీ ఉద్యోగులు ఇళ్ల నుండే పని చేసే విధంగా చూడాలన్నారు. ఎస్టీఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకోవాలని అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేసి విపత్తును ఎదుర్కోవాలనివి సూచించారు. అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎయిర్ లిఫ్టింగ్ కు సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని జిల్లాలలో టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల కాజ్ వే ల వద్ద ప్రమాదాలు జరగకుండా హోంగార్డులను ,బారికేడ్లను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు .పొంగి ప్రవహించే వాగులు, వంకలు, లో లెవెల్ బ్రిడ్జిల వద్ద ఎవరు దాటే ప్రయత్నం చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. తెగడానికి ఆస్కారం ఉన్న చెరువులు, కుంటల ను ముందే గుర్తించి తక్షణమే వాటిని పటిష్టం చేయాలని తెలిపారు. కుండపోతగా కురిసే వర్షాన్ని సైతం తట్టుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు రానున్న 48 గంటలు, 72 గంటలు, అలాగే ఈ నెల 18వ తేదీ వరకు వివిధ జిల్లాల్లో కురిసేందుకు అవకాశం ఉన్న వర్షపాతం, వాతావరణ శాఖ హెచ్చరికలను వివరించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీనియర్ ఐఏఎస్ అధికారులు, డిజిపి జితేందర్, తదితరులు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, దేవరకొండ ఏసిపి మోనిక, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## బాంబుల ముడిసరకు తయారీ పరిశ్రమలో పేలుడు

### పెద్దకందుకూరు ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలోస్టీమ్ పైపు పగిలి కార్మికుడు సదానందం మృతి

**యాదగిరిగుట్ట ఆగష్టు 12 ప్రభాతవార్త**

యాదాద్రి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరులోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ఖి కంపెనీలో మరో సంఘటన నెలకొంది.ఈ ఎమ్ బ్లాక్ లో ప్లాంట్ స్టీమ్ పైప్ ఓపెన్ చేసే క్రమంలో ప్రమాదవాషత్తు సదానందం అనే కార్మికుడు మృతి చెందాడు.ఈ సంఘటన వివరాలలోనికి వెళితే స్టీమ్ ప్రెషర్ ఎక్కువ కావడంతో ప్రమాదం తలెత్తినట్లు సమాచారం అందించిన కంపెనీ యాజమాన్యం.స్టీమ్ పైపు పగిలి కార్మికుడి తలకు బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మృతి చెందిన కార్మికుడు ఆలేరుకు చెందిన సదానందంగా గుర్తించిన యాజమాన్యం. గత ఇరవై సంవత్సరాల క్రితం గోదావరిఖని నుండి బదిలీ పై సదానందం ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీలో చేరాడు.పోలీసుల కథనం ప్రకారం యాదాద్రి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున సుమారు ఏడు గంటల ముప్పై నిమిషాల సమయంలో ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో ప్లాంట్ బయట స్టీమ్ పైప్ ఓపెన్ చేసే క్రమంలో ఎయిర్ ప్రెషర్ ఎక్కువ అవ్వడంతో ప్రమాదం సంభవించడంతో అక్కడున్న సదానందం అనే కార్మికుడు మృతి చెందడని యాదగిరిగుట్ట ఏసీపీ.శ్రీనివాస్ నాయుడు మీడియా సమావేశంలో తెలిపారు .ప్రమాదానికి గల కారణాలను ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామని సంబంధిత లోపాల ను వెలికి తీస్తామని అన్నారు.బీజేపీ జిల్లా అధ్యకుడు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ కార్మికులకు ఉపాధి కలిపిస్తూ ప్రతి కార్మికులకు రక్షణ కావచాలు ఇవ్వాలని బాంబు టెస్టింగ్ చేస్తే చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు వైబ్రేషన్ ధ్వనులు వస్తున్నాయని బాంబు పేలితే పదిహేను కిలో మీటర్ల మేర దూరం ప్రభావం ఏర్పడుతుందని మూడు నుండి అయిదు,ఆరు గ్రామాలపై తీవ్ర ప్రభావం పడుతోందని స్థానికులు తెలిపారు. యాజమాన్యం నిర్లక్ష్య వైఫల్య కారణంగానే ఇలాంటి సంఘటనలు పదే పదే జరుగుతున్నాయని ఎన్ని ప్రమాదాలు జరిగిన అధికారుల వైఖరి మాత్రం మారడం లేదని కంపెనీ లో పని చేసే ప్రతి కార్మికుడికి రక్షణ లోపం కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుంది అని బీజేపీ జిల్లా అధ్యకుడు ఉట్కూరి అశోక్ గౌడ్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, బీజేపీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు,కర్రే ప్రవీణ్,కర్రే శ్యామ్,ప్రసాద్,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు....

### కంపెనీ యాజమాన్యం డైరెక్టర్ దుర్గాప్రసాద్ వివరణ

ఈ ఎమ్ వన్ బ్లాక్ లో ప్రొడక్షన్ లేనందున గత నెల రోజులుగా ముసివేయడం జరిగిందని సదానందం అనే వ్యక్తి వేరే బ్లాక్ లో డ్యూటీ ఉండగా అతను ఆ స్టీమ్ పైపు ఓపెన్ చేయమని ఎవరు చెప్పలేదని యాజమాన్యం అన్నారు.స్టీమ్ ఓపెన్ చేయడానికి గల కారణాలు తెలుసుకుని కంపినీలో చేసే అధికారులను అడిగి వివరాలు తెలియజేస్తా అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పూర్తి వివరాలు సేకరించి అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని యాజమాన్యం మీడియా సమావేశం లో అన్నారు...మృతుడి కుటుంబానికి గత మూడు నెలల క్రింద జరిగిన సంఘటన కాటేపల్లి ప్రీమియర్ ఎక్స ప్లోసివ్ కంపెనీలో ప్రమాదవ శాత్తు జరిగిన ప్రమాదంలో మృత్తుల కుటుంబ సభ్యులకు కోటి పరిహారం ఇచ్చినట్లు కార్మికుడు సదానందంకు కూడా కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని సదానందం భార్యకు ఉద్యోగంతో పాటు సరియైన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న బి ఎమ్ ఎస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

### చికిత్స పొందుతూ ఒకరు మృతి

**చౌటుప్పల్, ఆగష్టు 12 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండల పరిధిలోని శ్రీనీ పరిశ్రమ సమీపంలో ఈ నెల 10వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై హైద్రాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి ఒకరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పంతంగి గ్రామానికి చెందిన బోయ సాయమ్మ(70) తన కుమారుడు బోయ భిక్షంతో కలిసి ఈ నెల 10న చిన్నకొండూరు గ్రామంలోని సమీప బంధువుల అంత్యక్రియల్లో పాల్గొని తిరిగి పంతంగికి మోటార్ సైకిల్పై వెల్తున్నారు. మార్గమధ్యలో జాతీయ రహదారిపై గల శ్రీనీ పరిశ్రమ సమీపంలోకి రాగానే సాయమ్మ చీర మోటార్ సైకిల్ టైర్లో పడి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో సాయమ్మ, భిక్షంలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం 108లో చౌటుప్పల్ ఆస్పరతికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్కు తరలించారు. చికిత్స పొందుతూ సాయమ్మ మృతి చెందారు.

## అక్రమాలకు అడ్డుకట్ట

### (మొదటి పేజీ తరువాయి..)

కూలీలందరికీ జాబ్ కార్డు లు జారీ చేసి పనులు చేసేలా అవకాశం కల్పించింది. చేసిన పనికి తగినట్లుగా వేతనాలను చెల్లిస్తున్నారు. నాటినుండి పథకం అమలులో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. పనులు పక్కాగా జరిగేలా ఎక్కడ అక్రమాలు చోటు చేసుకోకుండా మండల స్థాయిలో, జిల్లాస్థాయిలో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సంవత్సరానికి ఒకసారి సోషల్ ఆడిట్ నిర్వహించి అక్రమాలు చోటు చేసుకుంటే రికవరీ చేయడము లేదా అందుకు బాధ్యులైన సిబ్బందిని సస్పెండ్ చేయడం జరుగుతుంది. గ్రామాలలో వివిధ రకాల పనులను ఈ పథకం కింద నిర్వహిస్తున్నారు. పక్కా పనులు కూడా చేస్తున్నారు. ప్రతి సంవత్సరం జాబ్ కార్డు లు పొంది పనులకు హాజరు అయ్యే వారి సంఖ్య పెరుగుతుంది. ఈ నేపథ్యంలోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నకిలీ హాజరు నమోదు కాకుండా నియంత్రించాలని ప్రభుత్వము నిర్ణయించింది. పలుచోట్ల అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించిన ప్రభుత్వం ఈ నిర్ణయము తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సాధ్యమైనంత తొందరలో ఈ కేవైసీ విధానాన్ని అమలు చేసేందుకు కార్యాచరణను రూపొందిస్తున్నారు. ఈ కేవైసీ విధానంతో అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు యోచిస్తున్నారు. కూలీల వివరాలను సిబ్బంది సేకరిస్తున్నారు. కొన్ని మండలాలలో ఒక కూలీకి బదులు మరొకరు పనులకు వెళ్తున్నట్లు గుర్తించిన నేపథ్యంలో నకిలీ హాజరుకు అడ్డుకట్ట వేసేలా ప్రభుత్వం నిర్ణయించి ఈ కేవైసీ విధానము అమలు చేయనుంది. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 2.63 లక్షల మందికి జాబ్ కార్డులు ఉన్నాయి. 5.70 లక్షలమంది కూలీలుగా నమోదు అయ్యారు. 2.15 లక్షల మంది ఉపాధి పనులకు వెళ్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పనులకు హాజరవుతున్న కూలీల వివరాలను నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్ లో అప్లోడ్ చేయాలి. ఈ క్రమంలో కొందరు సిబ్బంది నకిలీ ఫోటోలను అప్లోడ్ చేస్తున్నట్లు ప్రభుత్వము, అధికారులు గుర్తించారు. వర్షపు నీరు వృధాగా పోకుండా భూగర్భ నీటిమట్టం పెంచేందుకు తాగునీటి సమస్య నివారణకు ఇంకుడు గుంతల నిర్మాణం అవసరం. వర్షాకాలంలో వరద నీరంతా ఇంకుడు గుంతల్లోకి వెళ్లి భూమిలోకి ఇంకి నీటిమట్టం పెరుగుతుంది. సూర్యాపేట జిల్లాలోని నేరేడుచర్ల, తిరుమలగిరి, హుజూర్నగర్, కోదాడ, సూర్యాపేట మున్సిపాలిటీలలో ఇంకుడు గుంతల నిర్మాణము చేపట్టారు. ఐదు మున్సిపాలిటీలలో 141 వార్డులు ఉన్నాయి. ఒక్కొక్క వార్డులో పది చొప్పున ఇంకుడు గుంతలు నిర్మిస్తున్నారు. సీసీ రోడ్లను నిర్మించడంతో భూమిలోకి నీరు ఇంకే అవకాశం లేకపోవడంతో అంతర్గత సీసీ రోడ్ల పక్కన ఇంకుడు గుంతలు నిర్మిస్తే నీరు చేరి భూమిలోకి ఇంకే అవకాశం ఉంది. గుంతలపై జాలీలను కూడా ఏర్పాటు చేయాలి. లేనిపక్షంలో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంటుంది. ఇంకుడు గుంతల నిర్మాణంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను భాగస్వామ్యము చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందంటున్నారు. కొత్తగా నిర్మించే గృహాలకు ఇంకుడు గుంతలు తప్పనిసరిగా నిర్మించాలని నిబంధన పెట్టాలని లేని పక్షంలో గృహాల నిర్మాణానికి అనుమతి ఇవ్వకూడదని పలువురు సూచిస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంటున్నారు. కొత్తగా గృహాలు నిర్మించుకునేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా సూచించాలంటున్నారు. ఈ మేరకు మున్సిపాలిటీల పరిధిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. నీటి సంరక్షణ పథకాలపై అవగాహన కూడా కల్పిస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పలు రకాల పనులను గ్రామాల్లో చేపడుతూ కూలీలకు ఉపాధి కల్పిస్తూ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వము, అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. రెండు దశాబ్దాలుగా ఈ పథకము అమలు జరుగుతుంది.

## అర్హులందరికీ రేషన్ కార్డులు

### ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, ఆగష్టు 12:**



బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ పాలనలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని సాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. మంగళవారం హాలియా లోని శ్రీ లక్ష్మీ ృనరసింహ గార్డెన్స్ లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి అనుమల మండల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, మార్కెట్ చైర్మన్లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, నాయకులు చింతల చంద్రరెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, వెంపటీ శ్రీనివాస్, యడవల్లి వల్లభారెడ్డి, గౌని రాజ రమేష్ యాదవ్, బుచ్చిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్, మజార్ మోహినిద్దీన్, పాండు నాయక్, చెరుపల్లి ముత్యాలు, చల్లమట్టారెడ్డి, జూపల్లి శ్రీనివాస్, కృష్ణారెడ్డిమండల ప్రత్యేక అధికారి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు దొంగలను అరెస్టు చేసిన నకిరేకల్ పోలీసులు

ప్రభాతవార్త నకిరేకల్ 12 ఆగస్టు

పట్టపగలు తాళాలు వేసిన ఇండ్ల తాళాలు పగలగొట్టి ఇండ్లలోకి ప్రవేశించి బంగారం, వెండి, నగదు సెల్ ఫోన్ లు స్కూటీని దొంగిలించుకొని పోతున్న ఇద్దరు దొంగలు అరెస్టు చేసిన నకిరేకల్ పోలీసులు, నిందితుల వద్ద నుండి ఏడు లక్షల 84 వేల విలువ గల ఐదు తులాల ఒక గ్రాము బంగారం, 119 తులాల వెండి, నగదు 45 వేల రూపాయలు,1 స్కూటీని, రెండు సెల్ ఫోన్లు, దొంగతనం చేయడానికి ఉపయోగించిన ఒక ఇనుప రాడును పోలీసులు స్వాధీనం చేసు కున్నారు, ఏ వన్ వల్లమళ్ల ప్రదీప్ కుమార్ అలియాస్ బంటి సన్నాఫ్ లేటు బాలరాజు, వయసు 22 సంవత్సరాలు నార్కెట్పల్లి గ్రామము మండలం స్వంత నివాసము, ఇను పాముల గ్రామం కేతపల్లి మండలం నల్గొండ జిల్లా, జే సి ఎల్ మైనర్ బాలిక వయసు 14 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, 03.07.2025 రోజులు నకిరేకల్ టౌన్ లోని చీమల గడ్డ కాలనీకి చెందిన పరోడా సుమలత భర్త మురళి ఉదయం ఏడు గంటల సమయంలో తన ఇంటికి తాళం వేసిన కూలి పనికి పోగా తన కూతురి ఒక్కరే ఇంటి వద్ద ఉన్నది, సుమారు 11 గంటల సమయంలో తన కూతురు ఆడుకోవడానికి ఎదురింటికి పోయి తిరిగి సుమారు 12 గంటల సమయంలో ఇంటికి వచ్చేసరికి వారి ఇంటి రూము తన అన్నయ్య రూము తల్లిదండ్రులు రూముల తాళాలు పగలగొట్టి తలుపులు తెరిచి ఉండి అట్టి మూడు రూముల్లో బీరువాలో ఉన్న బంగారం, వెండి ,ఆభరణాలు, కొంత నగదును దొంగలు



దొంగిలించుకొని పోయినారు, ఇట్టి విషయంపై నకిరేకల్ పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది, నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఐపీఎస్ సూచనల మేరకు నల్గొండ డిఎస్పి కె శివరాంరెడ్డి పర్యవేక్షణలో నకిరేకల్ సిఐపి రాజశేఖర్ ఆధ్వర్యం లో నకిరేకల్ ఎస్సై బి లచ్చిరెడ్డి,వారి సిబ్బంది, నాలుగు టీములుగా ఏర్పడి కేసును చేదించడం అయినది, ఇట్టి దొంగతనం కేసు దర్యాప్తులో భాగంగా పైన తెలిపిన నిందితులను చందుపట్ల స్టేజి వద్ద నకిరేకల్ తిప్పర్తి రోడ్డుపై వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానా స్పదంగా స్కూటీపై తిప్పర్తివైపు నుండి నకిరేకల్ కు బైకు పై వస్తుండగా ఏవన్ వల్లమల్ల ప్రదీప్ బంటిని పట్టుబడి చేసి విచారించగా గతంలో మైనర్ గా ఉన్నప్పుడు నకిరేకల్ శాలిగౌరారం ,కట్టంగూర్ ,నార్కెట్పల్లి, నల్లగొండ, టౌన్ పోలీస్ స్టేషన్లో పరిధిలో 14 దొంగతనాలు చేసి రుజువైనల్ హోమ్ జైలుకు కు పంపడం జరిగింది, అతడు నకిరేకల్ లో దొంగతనం కేసులో 8 నెలలు జైలు శిక్ష అనుభవించి గత డిసెంబర్ 2024 జైలు నుండి విడుదల అయినాడు ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్కు వెళ్లి పరిచయం ఉన్న జెసిఎల్ తో కలిసి నాలుగు విలాసాలకు అలవాటు పడి దొంగతనాలను నేరాలకు పాల్పడుతున్నామని తెలిపినారు, ఈ క్రమంలోనే నకిరేకల్ కట్టంగూర్ చిట్యాల నల్లగొండ టౌన్ నల్గొండ రూలర్ మరియు నా ర్కెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో పరిధిలో నేరస్తులు అయిన ప్రదీప్ అలియాస్ బంటి, జే సి ఎల్ మైనర్ బాలిక పట్టపగలు తాళాలు వేసిన తాళాలు పగలగొట్టి ఇండ్లలోకి ప్రవేశించి బంగారం వెండి నగదు సెల్ ఫోను గొదిలించుకుని వారు దొంగిలించిన షూటిపై పారిపోయేవారు ,వారి ఒప్పుకోలు ప్రకారం వారి నుండి ఏడు లక్షల 84 వేల, విలువ గల ఐదు కులాల ఒక గ్రామం బంగారం 119 తులాల వెండి నగదు 45 వేలు, ఒక స్కూటీని, రెండు సెల్ ఫోన్లు, దొంగతనం చేయడానికి ఉప యోగించిన ఒక ఇనుప రాడ్డును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, ఇట్టి కేసులో చేదించిన నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి ,నకిరేకల్ సిఐపి రాజశేఖర్, నకిరేకల్ ఎస్సైలు బి లచ్చిరెడ్డి, జి కృష్ణ చారి, క్లూస్ టీం ఎస్ఐ శివ, వారి సిబ్బంది వై వెంకటేశ్వర్లు, డి శ్రీకాంత్ ,ఎం శ్రీను, కే జనార్దన్ , మధుకర్ , సురేష్ ఏ సుధాకర్ ,ఏం నాగార్జున, శ్రీనివాస్, హెచ్ జి లను నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ అభినందించడం జరిగింది.

## కేజీబీవి హాస్టల్ ను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

కట్టంగూర్, ఆగస్టు 12, ప్రభాతవార్త,



కట్టంగూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కళాశాలను మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు అందిస్తున్న సేవలను పరిశీలించి, విద్యార్థుల ను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, హాస్టల్లో సందర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వాస్తవాలు పరిశీలించి మాట్లాడాలన్నారు. కట్టంగూర్ కేజీబీవీలో వసతుల గురించి తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గడ్డపాటి దానయ్య, దార బిక్షం, బూరుగు శ్రీను, పులిగిల్ల అంజయ్య, బండారు కృష్ణ, కత్తుల శంకర్, కత్తుల వెంకన్న, కొంపెల్లి శ్రీకాంత్, తన్నీరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు భరోసా కల్పన కోసమే మహిళా పోలీసుల పెట్రోలింగ్

జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్



**నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 12, ప్రభాతవార్త** : సమాజంలో జరుగుతున్న నేరాలలో బాధితులకు భరోసా కల్పించడానికె మహిళ పోలీసుల పెట్రోలింగును ప్రారంభించినట్లు నల్లగొండ జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ అన్నారు. షీ లీడ్స్ నల్లగొండ బిలీవ్స్ అనే నినాదంతో ఏర్పాటు చేసిన కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూనేరాలను దృష్టిలో ఉంచుకొని మహిళ పోలీస్ సిబ్బంది,పురుష సిబ్బందితో సమానంగా ప్రజల్లోకి వెళ్లి క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ బాధితులకు బరోసా కల్పిస్తూ తక్షణ చర్యలు తీసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.మహిళా పోలీస్ సిబ్బంది కేవలం పోలీస్ స్టేషన్లో రిసెప్షన్, రికార్డు వర్క్, సి సి టి ఎన్ ఎస్, టెక్ టీమ్ లాంటి విధులకే పరిమితం కాకుండా పోలీసు సంబంధిత అన్ని విధులు క్రైమ్ సంబంధిత, నేర పరిశోధన, కమ్యూనిటీ పోలిసింగ్, బ్లూ కోల్ట్స్, నైట్ పెట్రోలింగ్,పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమన్స్ , మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, డయల్ 100, విలేజ్ పోలీస్ ఆఫీసర్,బందోబస్త్ డ్యూటీ ల లాంటివి అన్ని విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకొని వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి సెల్ఫ్ డిఫెన్స్ లాంటి శిక్షణలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. దీనిలో భాగంగా మొదటగా ఈ రోజు నుంచి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా పోలీస్ సిబ్బంది బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నారుఈ కార్యక్రమంలో ఏఎస్ పి మోనిక ,అడిషనల్ ఎస్ పి రమేష్, నల్లగొండ డీఎస్ పిశివరాం రెడ్డి, ఏ.ఆర్ డీఎస్ పి శ్రీనివాసులు, ఎస్.బి సిఐ రాము, టుటౌన్ సిఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహలక్ష్మయ్య, ఆర్.ఐలు సూరప్ప నాయుడు,సంతోష్,శ్రీను మహిళా ఎస్.ఐలు శ్రావణి,విజయ బాయి మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిత్రియాల గ్రామంలో ఘనంగా బోనాల సందడి

ప్రభాత వార్త ఆగస్ట్ 12 చందంపేట

చందంపేట మండలం చిత్రియాల చుట్టుపక్క గ్రామాలలో ప్రజలు గత 130 సంవత్సరాలుగా చరిత్ర కలిగిన అంకాలమ్మ జాతర ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది శ్రావణమాసం సందర్భంగా జరిగే అమ్మవారి జాతరకు అలాగే గౌడ్స్ కుల దైవం అయిన కాటమయ్య రేణుక ఎల్లమ్మ తల్లి కి బోనాలను సమర్పించడం జరుగుతుంది. ఊరేగింపులు కోలాటాలు భజనలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని బోనాలను అమ్మవారికి ప్రథమ పట్టాలుగా ఉన్నారు ఇందుకు గాను ఆలయ కమిటీ పూర్తి ఏర్పాట్లను ఏర్పాటు చేశారు గత వారం రోజులుగా ఉపవాసాలు తో భక్తులు దీక్షలు అనుసరించి నిష్ఠగా పూజలను సమర్పిస్తున్నారు

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదం కేసులో నిందితునికి 6 నెలలు జైలు శిక్ష

రూ. 2 వేల జరిమానా

**కట్టంగూర్, ఆగస్టు 12, ప్రభాతవార్త,** రోడ్డు ప్రమాదము కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష రూపాయలు రెండు వేల జరిమానాలను విధిస్తూ నకిరేకల్ కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి షేక్ ఆరిఫ్ తీర్పు నిచ్చినట్లు కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం తేదీ 18.03.2015 రోజు సాయంత్రము 6 గంటల సమయమున శాలిగౌరారం మండలము ఆకారం గ్రామానికి చెందిన బట్టా సుమన్, 22 సంవత్సరములు, వారి బందువు అదే గ్రామానికి చెందిన మందుల పరిమళ(20), అనువారు వారి బంధువుల ఇంట్లో వేడుక గురించి చెర్వు అన్నారం గ్రామము వచ్చి, తిరిగి ఐటిపాముల గ్రామము వెళ్ళుట గురించి ఎక్స్ రోడ్ వద్ద బైక్ పై రోడ్ క్రాస్ చేస్తుండగా, హైదరాబాద్ వైపు నుండి విజయవాడ వైపుకి వెళ్తున్న కార్ దానిని నేరస్తుడు అంగోత్ కిషోర్, అతి వేగముగా నడిపి బైక్ కి వెనుక నుండి టక్కరు ఇవ్వగా, సుమన్ కి కాళ్లు విరుగగా, వెనుక కూర్చున్న పరిమల తలకి బలమైన గాయము తగిలి చికిత్స పొందుచూ చనిపోయినది. ఇట్టి విషయము గురించి సుమన్ తండ్రి బట్టా వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు, అప్పటి ఎస్ఐ విజయ్ ప్రకాష్ కేసు నమోదు చేసి పరిశోధన అనంతరము ఇట్టి కేసులో అంతిమ నివేదిక ను కోర్ట్ లో దాఖలు చేసినారు. కేసు విచారణ అనంతరము ఈ రోజు నేరస్తుడు అయిన అంగోత్ కిషోర్ అను అతడికి 6 నెలలు జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించారు. కేసు విచారణకు ప్రస్తుత ఎస్ఐ, కట్టంగూర్ మునుగోటి రవీందర్, కోర్టు పిసి, కె. వెంకన్న సహకరించించగా ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి కె.విజయ వాదించారు.

## నాటిన మొక్కలను సంరక్షించాలి.

నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 12



నాటిన ప్రతి మొక్కలను సంరక్షి ంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అటవీశాఖ బీట్ ఆఫీసర్ విక్రమ్ మరియు మండల విద్యాధికారి లావూరి వెంకన్న అన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం తుమ్మడం జిల్లా పరిషత్ పాఠశాలలో మొక్కలు నాటి వారు మాట్లాడారు. విద్యార్థులచే మొక్కలు నాటి వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో బీట్ ఆఫీసర్ కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు సైదిరెడ్డి, నాగమణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ట్రైనర్ గా ఎంపికైన గూడూరు అంజిరెడ్డి

నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగష్టు 12



తెలంగాణ ఆంటి నార్కోటిక్ బ్యూరో (ఈగల్ ఫోర్స్) సంస్థ ద్వారా ఉత్తమ ట్రైనర్ గా గూడూరు అంజిరెడ్డి ఎంపికయ్యారు. మంగళ వారం హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఆంటీ నార్కోటిక్స్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డ్రగ్స్ పై అవగాహన కల్పించడం లో ఉత్తమ సేవలు అందించిన వారికి . టి జీ ఏ ఎన్ బి డైరెక్టర్ జనరల్ సందీప్ సండిల్యా, ఎస్ పి సీతారాములు చేతుల మీదుగా అవార్డు అందించారు. ఈ కార్యక్రమం లో ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు, శ్రీధర్ వీరమళ్ళ, డి ఎస్ పి లు కృష్ణ మూర్తి, సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహా పుణ్య కార్యం



*చిలుకూరు ఆగస్టు 12 ప్రభాతవార్త*

మ్తండల కేంద్రంలోని కాలువ ఒడ్డున ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కోదాడ రూరల్ సీఐ రంజిత రెడ్డి చిలుకూరు ఎస్సై సురేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల్లో అన్నదానం చేయడం గొప్ప పుణ్యకార్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందు ఆలయంలో సీఐ రంజితా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అన్నదానాన్ని ఖమ్మం జిల్లా బోనకల్లు గ్రామానికి చెందిన బొల్లగాని వెంకటేశ్వర్లు వెంకమ్మ. ఎలమంద రమాదేవి దంపతులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు కొడారు వెంకటేశ్వర్లు. కట్టెకోల చంద్రయ్య. చంబిరెడ్డి. వీరభద్రం శ్రీనివాసు రోజా భవాని. పద్మ లావణ్య తదితరులు పాల్గొన్నారు

## కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు

*నడిగూడెం, ఆగస్టు 12, ప్రభాతవార్త:*

స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కృష్ణంరాజుపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయనను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ నరసింహ ఉత్తర్వులు జారీ చేశారు. నలుగురు మహిళలను వివాహం చేసుకొని వేధింపులకు గురి చేశాడని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. మైనర్ బాలికతో వివాహానికి సిద్ధమయ్యాడని, నిత్య పెళ్లి కొడుకుని బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నారని సామాజిక మాధ్యమాల్లోవచ్చిన ఆరోపణలపై ఎస్పి స్పందించారు.ప్రత్యేక టీం తో విచారణ జరిపించారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ ఎస్పి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ ఉత్తర్వులను అందజేశారు.

## ఇంటిటికి మొక్కల పంపిణీ

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో కాంగ్రె స్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎండి అజీజ్ పాషా, మాజీ కౌన్సిలర్ అట్లూరి మంజు ల హరిబాబు లు మంగళవారం ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్ర మం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వన మహోత్సవం లో భాగంగా మొక్క లు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. అలాగే పర్యావరణ పరిర క్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బం రాజు, వార్డ్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఆర్ పి విజయలక్ష్మి, శిరీష, బాలమ్మ, పుష్పవేణి, సీత, పున్నమ్మ, నాగమణి, వార్డు మహిళలు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్మాణానికి రైతులు సహకరించాలి

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :*

ప్రభుత్వం పట్టణ పరిధిలో మగ్దూనగర్ సమీపంలో నిర్మించ తలపెట్టిన వ్యవసాయ విశ్వ వి ద్యాలయానికి రైతులు భూము లు అందించి సహకరించాలని ఆర్డిఓ వీ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం రైతులతో నిర్వహించిన



సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేయించిన వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 200 ఎకరాల వరకు వ్యవసాయ భూమి అవసరం ఉందని, విశ్వవిద్యా లయం నిర్మాణానికి అవసరమైన వ్యవసాయ భూమిని సర్వే నిర్వహించడం జరుగుతుందని రైతులు సహకరించాలని తెలిపారు. అలాగే రైతులు ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయ నిర్మాణం కోసం భూమిని అందించేందుకు ముందుకు వస్తే ప్రభుత్వ మద్దతు ధర చెల్లించి కొనుగోలు చస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ విషయంలో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున రెడ్డి, నాయకులు తన్నీరు మల్లికార్జున రావు ఎరగాని నాగన్న గౌడ్, గల్లా వెంకటేశ్వర్లు, అరుణ్ కుమార్ దేశ్ మఖ్, రైతులు పాల్గొన్నారు

## ఎరువులు సక్రమంగా పంపిణీ చేయాలి

*మునగాల ఆగస్టు 12 ప్రభాతవార్త*



రైతులకు ఎరువులు సక్ర మంగా అందించా లని జిల్లా సహకార సంఘం అధికారి పద్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సొసైటీని , తాడు వాయి సహకార సంఘాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతుల ఎరువులు పంపిణీ తో పాటు స్టాక్ రిజిస్టర్లు నమోదు చేయాలన్నారు. రైతులకు ఎరువుల కొరత లేదని ఖరీఫ్ సీజన్ కు సరిపడా అందుబాటులో ఉన్నాయన్నారు. కొరత ఉందని రైతులు తొందరపడాల్సి న పనిలేదన్నారు. సొసైటీ లో ఉన్నటువంటి ఎరువుల స్టాక్ ను పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి రాజు సొసైటీ సీఈవో బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

*కోదాడ, ఆగస్టు 12 ,ప్రభాతవార్త:*



స్థానిక కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఇన్ ఇండియా పద్మశ్రీ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ 133 వ జయంతి ని పురస్కరించుకొని గ్రంథాలయం విభాగం ఆధ్వర్యం లో మంగళవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దివంగత ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హదస రాణి, అధ్యాపక బృందం నివాళుల ర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశంలో గ్రంథాలయ ఉద్యమా నికి మూల పురుషుడు ఎస్ ఆర్ రంగనాథన్ అన్నారు. భారతదేశంలో స్వాతంత్రో ద్యమ సమయంలో గ్రంథాలయ ఉద్యమం స్వాతంత్ర ప్రేరణలో ముఖ్య భూమిక పోషించింద న్నారు. విద్యార్థులు కళాశాల గ్రంథాలయం లోని పుస్తకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. సాంకేతిక ప్రగతి తో అందిస్తున్న డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని సైతం విద్యార్థులు సెల్ ఫోన్ల ద్వారా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చందా అప్పారావు, కళాశాల గ్రంథాల య అధికారి మాతంగి యాకో బు, అధ్యాపకులు నిర్మలా కుమారి, ఎస్.ఎం. రఫీ, పల్లపాటి సైదులు, ఫ్రాన్సిస్, సుమలత, సైదమ్మ, అధ్యాప కేతర సిబ్బంది వేణుగోపాల్, ఇస్మాయిల్, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

## డీజే నిర్వాహకులను తహసిల్దార్ ముందు బైండోవర్



*మునగాల ఆగస్టు 12 ప్రభాతవార్త*

మునగాల మండలంలో డీజే నిర్వాహకులను తాసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు సిఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీజే నిర్వాహకులు ఇకనుంచి మండలంలో వినాయక చవితి, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, పండగలు ,పెళ్లిళ్ల సమయాలలో ఎక్కడ కూడా డీజే సౌండ్లు పెట్టకుండా ఉండాలని సూచించారు.డీజే లు పెట్టడం తో వచ్చేటటువంటి అనర్థాల పై వారికి అవగాహన కల్పించారు. ఇకనుంచి ఎవరైనా డిజేలు పెట్టి బైండోవర్ను ఉల్లంఘన చేస్తే గవర్నమెంట్ కి ఐదు లక్షలు డిపాజిట్ చేయవలసి ఉంటుందన్నారు. సదరు వ్యక్తుల పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 12 మంది ని మునగాల తహసిల్దార్ చంద్రశేఖర్ ముందు ఐదు లక్షల పోచికత్తుకు బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఇకపై శబ్ద కాలుష్యం కాకుండా డిజెలు ఏర్పాటు చేసేది లేదని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఎస్సై ప్రవీణ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర

*నడిగూడెం, ఆగస్టు 12, ప్రభాతవార్త:*



సిపిఎం సీనియర్ నాయకులు, అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతి వేడుకలను మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో నడిగూడెం, వేణుగోపాలపురం గ్రామాల్లో నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు. దేశంలో పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు ఎంత కృషి చేయాలన్నారు. రాజకీయ రంగంలో వివిధ హోదాలలో పనిచేసే పార్టీకి గుర్తింపు తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కోరట్ల శ్రీనివాస్, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, మల్లెల వెంకన్న, సంపత్ పిచ్చయ్య, కాసాని వినోద్, బొల్లి నగేష్, కళ్యాణ్, రాజు, లింగయ్య, శ్రీను, పెద్ద గోపయ్య, రామయ్య, వెంకటేష్, సంజీ, బుచ్చమ్మ, వెంకటమ్మ, శ్రీలత, పూజిత తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ లీకేజీలను గుర్తించాలి

*నడిగూడెం, ఆగస్టు 11, ప్రభాతవార్త:*

అంతర్గత మిషన్ భగీరథ పైప్ లైన్ లు లీకేజీ అవుతే వెంటనే గుర్తించి గ్రామపంచాయతీల నిధులతో మరమ్మతులు జరిపించాలని మండల ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహమ్మద్ ఇర్ఫాన్ కోరారు. పైపుల లీకేజీలను మరమ్మతులు జరిపించకపోతే నీరు కలుషితమై అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. గ్రామపంచాయతీలలో, ఆవాసాలలో ఉన్న మంచినీటి ట్యాంకులలో మిషన్ భగీరథ నీటితో నింపిన ప్రతిసారి మల్టీ వర్కర్స్, వాటర్ మెన్ తో క్లోరినేషన్ చేయించాలన్నారు. ట్యాంకులు, స్కీం బోర్డ్ చుట్టూ పెంట కుప్పలు, పిచ్చి మొక్కలు వెంటనే తొలగించాలన్నారు. వర్షాలు పడ్డప్పుడు తాగునీటిని కాచి చల్లార్చిన తర్వాతే వాడాలని గ్రామాలలో చాటింపు చేయించాలన్నారు. అనుకోని కారణాలతో మిషన్ భగీరథ సరఫరాలో అంతరాయం ఏర్పడితే గ్రామాల్లో స్కీ మోటర్ రిపేర్లు పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. వర్షపు నీరు గుంతల్లో నిల్వ ఉండకుండా మట్టితో పూడ్పించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో దోమలు పుట్టి మలేరియా, టైఫాయిడ్ తదితర రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## దరఖాస్తులకు నేడు తుది గడువు

*నడిగూడెం, ఆగస్టు12, ప్రభాతవార్త:*

రైతు బీమా పథకాన్ని క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఈ నెల 13 లోపు రైతులు దరఖాస్తులు చేసుకోవాలి. నేడు తుది గడువు. ఈ మేరకు కొద్దిరోజులుగా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సంవత్సరం జూన్ 5వ తేదీ లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకున్న రైతులు రైతు బీమా చేసుకునేందుకు అర్హులు. 1966 ఆగస్టు 14 నుంచి 2007 ఆగస్టు 14వ తేదీ మధ్యలో జన్మించిన రైతులు ఈ పథకానికి దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు వయసు కలిగిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తులు చేసుకోవచ్చు. పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా సంబంధిత జిరాక్స్ ప్రతులను ఆయా గ్రామాలలో ఏఈఓ లకు అందజేయవచ్చు. ఈ పథకంలో నమోదు చేసుకున్న రైతులు ప్రమాదవశాత్తు మృతి చెందితే కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తారు. నేడు తుది గడువు కావడంతో రైతులు రైతు బీమాకు దరఖాస్తులు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలి

**హుజూర్‌నగర్ టౌన్, ఆగస్టు 12,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన బీసీల 42 శాతం రిజర్వేషన్లు ఆమోదిస్తూ కేంద్ర ప్రభుత్వం పార్ల మెంట్లో చట్టం చేసే వరకు పోరాటాలు తప్పదని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవా రం సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు పార్ల మెంటు లో చట్టం చేయాలని కోరుతూ తహాసి ల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన చేయడం ద్వారా 56 శా తం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నిక ల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు పంపి తే,కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చట్టం చేయకుండా తాత్సా రం చేస్తున్నడం సరైనది కాద న్నారు. బిజెపి ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని,బీసీ బిల్లును అడ్డుకొని బీసీలను మోసం చేస్తుంద న్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో ఒంటరిగా పోరాటం కాకుండా రాష్ట్రంలోని అఖిల పక్షాలను ఢిల్లీకి తీసుకువెళ్లి ఐక్యంగా పోరాడాలని అన్నారు. రాష్ట్ర బీజేపీ ఎంపీలలో బీసీ ఎంపీ కేంద్ర మంత్రి గా ఉన్నారని ఆయన సైతం బీసీ బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించా రు. వెంటనే బీసీ బిల్లు ను ఆమోదిం చాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ నాగార్జున రెడ్డికి డిమాండ్ల తో కూడిన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండ ల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, పార్టీ నాయకులు శీలం శ్రీను, తుమ్మ కొమ్మయోన, చిన్నం వీరమల్లు ఎలకా సోమయ్య గౌడ్,రేపాకుల మురళి నర్సింగ్ లింగమ్మ, మీసాల వీరబాబు, ఇందిరాల నరేష్ శీలం వెంకన్న, పులి చింతల లక్ష్మ మ్మ, పాశం వీరబాబు పంగ వెంకటి, చింతకాయల మల్ల య్య, చింతకాయల పర్వతాలు, ఇంటి తిరపయ్య, దుగ్గి వేణు మునిని శంబ య్య, శీలం సావిత్రి, కిషోర్ వెంకటేష్ నాయక్, షేక్ ఖాసీం కొప్పుల నాగమ్మ, పిట్టల నాగేశ్వ రరావు, వట్టికూటి శ్రీను, అత్తిని అక్కమ్మ తురక తిరుపతమ్మ దాసరి సుభద్ర, వెంకన్న, కృష్ణా సైదా, గెల్లి రోశయ్య, భూపతి సైదులు, నెల్లుట్ల వెంకన్న తదిత రు లు పాల్గొన్నారు.

# మహిళలందరూ సంఘాల్లో చేరాలి

**గరిడేపల్లి, ఆగస్ట్ 12, ప్రభాతవార్త :**

ప్రతి మహిళ సమ భావన సంఘాల్లో సభ్యురాలుగా ఉండాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (బ్యాంక్ లింకేజీ) బెనర్జీ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 65 సంవత్సరాల పైబడిన వృద్ధ మహిళల సంఘం చేర్పించాలని, విభిన్న ప్రతిభావంతుల సంఘాలను ఏర్పాటు చేయడం, 15 నుంచి 18 సంవత్సరాల లోపు వారిని గుర్తించి కిషోర్ సంఘాలను ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాక సంఘం బయట ఉన్న మహిళలను గుర్తించి పాత సంఘాల్లో లేదా కొత్త సంఘాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. ఈనెల 31వ తేదీ వరకు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో వివో ఏలు ప్రతి ఇంటిని సర్వే చేసి పైన పేర్కొన్న నాలుగు కేటగిరీలో సంబంధించిన వారు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి సంఘాల్లో చేర్పించాలన్నారు. మహిళలు ఎవరు కూడా సంఘం బయట ఉండకూడదని తెలిపారు. బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి అర్హత ఉన్న సంఘాలకు లోన్ ఇప్పించడం, తిరిగి చెల్లింపులు



చేయించడం జరుగుతుండాలని ఆయన సూచించారు. సమావేశంలో ఏపీ ఎం డి అజయ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు వీర కుమారి, కోశాధికారి రజియా బేగం, కార్యదర్శి గంగమ్మ, స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ జ్యోతి, సీసీలు చిన్న, సుజాత, సరిత, దుర్గ, కవిత తో పాటు అన్ని సందర్భంగా అధ్యక్షులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**గట్టుప్పల్,12ఆగస్టు,ప్రభాతవార్త:**

గట్టుప్పల్ గ్రామంలో ఈ నెల 18న జరుగనున్న శ్రీ బీరప్ప కామరాతి బోనాల పండుగ సందర్భంగా శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కురుమ సంఘం నాయకులు ఆహ్వానించారు.మంగళవారం సంఘం నాయకులు ఎమ్మెల్యేను కలిసి బోనాల పండుగకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుండే సత్తయ్య,సంఘం నాయకులు కుండే చిన్న సత్తయ్య,బాలయ్య,శ్రీశైలం,చంద్రయ్య,బండారు శ్రీశైలం, మందుల శంకర్,బండ వేణు,కుండే రాజు,శ్రీశైలం,మహేష్, పాల్గొన్నారు.

## టిబి క్యాంపు.... అవగాహన...

**మర్రిగూడ,12ఆగస్టు,ప్రభాతవార్త:**

మర్రిగూడ మండల టిబి నోడల్ సూపర్వైజర్ జె.ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో టిబి ఎంబీఏ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంతంపేట గ్రామంలో మంగళవారం టిబి క్యాంపు నిర్వహించారు.ఈ క్యాంపులో ఎంఎల్‌హెచ్ పి.ప్రశాంతి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఏఎన్ఎం అరుణ మేరీ బిపి,షుగర్ పరీక్షలు చేశారు.క్యాంపును ఉద్దేశించి ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు తుమ్ములు వస్తున్నట్లయితే క్షయ కారక బ్యాక్టీరియా గాలిద్వారా ఇతరులకు వ్యాప్తి చెందుతుందని,రోగవ్యాప్తికి దోహదం చేస్తుందన్నారు.ఇలాంటి లక్షణాలు ఉన్నవారు ప్రథమంగామాస్కులు ధరించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యపరీక్షలు చేయించుకుని ,వ్యాధి నిర్ధారణ అయినవారు ఉచిత టిబి మందులువాడి వ్యాధివ్యాప్తిని అరికట్టాలని కోరారు.అనుమానిత లక్షణాలు ఉన్న ఏడుగురిని ప్రభుత్వ వాహనంలో పరీక్షలనిమిత్తం మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినట్లు ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో ఆశలు మమత,ఐ.సునీత,ముత్యాలి, ఎ.సునీత,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లైగింకదాడికి పాల్పడిన వ్యక్తికి జైలుశిక్ష,జరిమానా..

**మర్రిగూడ,12ఆగస్టు,ప్రభాతవార్త:**

2016 సంవత్సరంలో తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన పోలె నరేష్ అనేవ్యక్తి మైనర్ బాలికపై లైగింగకదాడికి పాల్పడిన ఘటనలో కేసు నమోదుకాగా,కోర్టు వాదనలు పూర్తి చేసి మంగళవారం నేరస్తుడికి పోక్సో కోర్టు మెజిస్ట్రేట్ కారాగార శిక్ష,15వేల రూపాయల జరిమానా విధించినట్టు,బాధితురాలికి జిల్లా న్యాయసేవాధికారులనుండి 5లక్షల రూపాయలు మంజూరు చేయాలని తీర్పు ఇచ్చినట్లు నాంపల్లి సిఐ దూది రాజు తెలిపారు.

## నిరుద్యోగుల ముందస్తు అరెస్టు



**హుజూర్‌నగర్ క్రైమ్,ఆగస్టు12,ప్రభాతవార్త:**

జాబ్ క్యాలండర్ విడుదలచేసి వెంటనే నోటిఫికేషన్లు జారీ చేయాలని "చలో గాంధి భవన్" ముట్టడి కి వెళుతున్న నిరుద్యోగులను మంగళవారం పోలీసులు ముందస్తు గా అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్ కు తరలించారు.అనంతరం స్వంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు . అరెస్టు అయిన వారిలో ఇందిరాల నరేష్ , జడ సాయి , ఇందిరాల శివ ,మద్దం వినోద్ , జాన్సన్ తదితరులు ఉన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



**హుజూర్‌నగర్ క్రైమ్,ఆగస్టు12, ప్రభాతవార్త:**

విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి దేవాలయం లో కుంకుమార్చన కార్యక్రమానికి వెలుతున్న బిజెపి శ్రేణులను హుజూర్‌నగర్ పోలీసులు మంగళవారం ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని పెద్దమ్మ గుడిని కూల్చివేయడాన్ని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైదరా బాద్‌లో ని పెద్దమ్మ గుడి ప్రాంగణంలో పెద్దమ్మ తల్లికి కుంకుమార్చన కార్యక్రమాలకు ఛలో బంజారాహిల్స్ నిలుపునిచ్చారు.ఈ క్రమంలో స్థానిక బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు అరెస్టయిన వారిలో ఇంటి రవి,గుండా గోపి,కంటు నాగరాజు,బలవంత్ సింగ్,సాధనాల నాగరాజు,కనకయ్య తదితరులు ఉన్నారు.

## సౌభాగ్యాన్ని ప్రసాదించే మంగళ గౌరీ వ్రతం



**నేరేడుచర్ల ,ఆగస్టు 12, ప్రభాతవార్త :**

సౌభాగ్యాన్ని ప్రసాదించే మంగళ గౌరీ వ్రతాన్ని నేరడుచర్లలోని శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, శ్రావణమాసంలో వచ్చే ప్రతి మంగళవారం మంగళ గౌరీ పూజిస్తే పార్వతి దేవికి మరొక పేరైన గౌరీ కరుణించడంతో మహిళలకు సౌభాగ్యం కలకాలం నిలుస్తుందని, దీర్ఘసమంగళీ భాగ్యం సొంతమవుతుందని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మంగళ గౌరీ వ్రతాన్ని ఆలయ పూజారి బృందావనం తేజ ఆధ్వర్యంలో ఆలయ మండపంలో ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించి వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా మంగళ గౌరీవ్రతాన్ని నిర్వహించారు, అత్యధిక సంఖ్యలో మహిళలు ఈ వ్రతాన్ని ఆచరించగ. ఆలయ పూజారి మంగళ గౌరీ వ్రత విశిష్టతను వివరించారు. మొదట ఆలయంలో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామి కి ప్రత్యేక అభిషేకాలు చేశారు, స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త రాచకొండ విజయ్ సహకారంతో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు, ఆలయ కమిటీ భక్తులకుకావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, పులిజాల వెంకటరమణారావు, ఉప్పల కృపాకర్, మా శెట్టి సైదయ్య, రాచకొండ శ్రీనివాసరావు, కంది బండ శ్రీనివాసరావు, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, గెల్లీ లక్ష్మీనారాయణ, చింతకుంట్ల శ్రీనివాసరావు, పొనుగోటి జంగారావు, కొణతం విజయలక్ష్మీ, పొనుగోటి శోభ, తాటికొండ పూలమ్మ, పార్వతి, గెల్లి చంద్రకళ, మోనిక పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ నిరంతర పోరాటం

**నేరేడుచర్ల ,ఆగస్టు 12 ,ప్రభాతవార్త :**

విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. మంగళవారం ఆయన నేరేడుచర్ల లో స్పందన జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ 90ఆవిర్భావ దినోత్సవ వేడుకల లో పాల్గొని మాట్లాడుతూ.చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అని భారత దేశంలో విద్యార్థుల కొరకు ఏర్పాటు చేయబడ్డ తొలి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో ఆ తరువాత అనేక ప్రజా ఉద్యమాలలో కార్యకర్తలు ఆత్మబలిదానం చేశారని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదించి విశాఖ ఉక్కు సాధనలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు ఆత్మబలిదానం వల్లనే సాధించబడ్డదని ఆయన గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు కళాశాలను ప్రభుత్వం తమ ఆధీనంలోకి తెచ్చుకొని ఆయా కాలేజీల్లో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం బకాయివున్న నాలుగు వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ,ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా కమిటీ సభ్యుడు కోమరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, యేసుమళ్ళ సతీష్, తులసి అభ్యాస్ సాయి రఘు సందీప్ , యశ్విత రూప మైథిలి తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న నేరేడుచర్లలో తిరంగా ర్యాలీ

**నేరేడుచర్ల ,ఆగస్టు 12, ప్రభాతవార్త:**

నేరేడుచర్లలో ఈనెల 14న సాయంత్రం ఐదు గంటలకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నేరేడుచర్ల మండల పట్టణ అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్ రెడ్డి కొణతం నాగిరెడ్డిలు తెలిపారు, మంగళవారం నేరేడు జిల్లాలో నిర్వహించిన బిజెపి మండల పట్టణ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఆగష్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలని కోరారు, దేశ విభజన సమయంలో జిన్నా కుటిల పన్నాగాం వలన 6 లక్షల మంది హిందువులను పాకిస్తాన్ లో ఊచకోత జరిగినప్పటికీ నెహ్రూ ప్రభుత్వం కనీసం స్పందించలేదని విమర్శించారు.ఈ దుశ్చర్యకు గుర్తుగా ఆగష్టు 14న తిరంగా ర్యాలీనిర్వహించనున్నట్లు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందడానికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు, ఈసమావేశం లో ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,కాలం నాగయ్య,ప్రోగ్రాం ఇంచార్జ్ లు తాళ్ల.నరేందర్ రెడ్డి,కుందూరు కోటి రెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు జగతయ్య, కార్యాలయం ఇన్ చార్జ్ దేవి రెడ్డి నాగిరెడ్డిపార్టీ నాయకులు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బైరెడ్డి బక్కిరెడ్డి,హిందూజ,ఉరిమల్ల రామూర్తి,బుస్సా.విమల,వినయ్, జొన్నలగడ్డ శ్రీను,గొడ్డేటి పవన్, శానం నాగరాజు, బచ్చు నాగరాజు, బండ్లపల్లి సైదులు, తదితరులుపాల్గొన్నారు.

# అన్నదమ్ములం ఇద్దరం సమర్థులమే

**. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి..**
**ఇద్దరు అన్నదమ్ములం ఉన్నామని పార్టీలోకి తీసుకొని హామీ ఇచ్చినప్పుడు తెలియదా..?.**
**.పార్లమెంట్ ఎన్నికల్లో రెండవసారి ప్రామిస్ చేసినప్పుడు మేమిద్దరరం ఉన్నామని తెలియదా..?.**
**.ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు లేరా..?**
**..ఇచ్చిన మాట ప్రకారం ఆలస్యమైన ఓపికతో ఉంటున్నా...**
**.సమీకరణకు అడ్డుపడేదెవరు.. అంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

*మునుగోడు ఆగస్టు 12 ప్రభాత వార్త*



ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమేనని.. ఇద్దరం గట్టి వాళ్ళమే.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మండల పరిధిలోని ఎలగలగూడెంలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నామని అన్నారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని రెండవసారి ప్రామిస్ చేసినప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నామని ప్రశ్నించారు. ఒడ్డు దాటి వరకు ఓడ మల్లయ్య.. ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉందన్నారు. 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారుగా.. మరి నల్గొండ జిల్లాలో 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న ముగ్గురు మంత్రులు ఉండడం తప్పేంటని ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు ప్రజలకు అన్యాయం జరుగుతే అది రాజగోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టే అన్నారు. నాకు అన్యాయం జరిగిన పర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని గత ప్రభుత్వానికి చెప్పిన.. ఇప్పుడు కూడా చెప్తున్నా అన్నారు. మీరు మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం ఇవ్వండి.. కానీ అప్పటివరకు మునుగోడు అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా ఆపొద్దన్నారు. ఈ ప్రాంతానికి అన్యాయం చేయొద్దు మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని అన్నారు. భువనగిరి పార్లమెంట్ నుండి ఎంపీగా పనిచేశాను, నల్గొండ జిల్లాకు ఎమ్మెల్సీగా పనిచేశాను, నల్గొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేస్తున్నాను.. మునుగోడు నియోజకవర్గం వెనుకబడి ఉంది అందుకు నిధులు సహకరించండి అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి పోతే పేదోడికి న్యాయం జరగాలి కానీ ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేటు పాఠశాలలు పేదోడి రక్తం తాగుతున్నాయన్నారు. పేదవాళ్లకు అండగా ఉండాలనే నేను కష్టపడుతున్నా.. ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చిన మునుగోడు ప్రజల కోసమే.. నా కోసం కాదన్నారు. ఇస్తామన్న మాట ఆలస్యమైంది సమీకరణలు కుదరటం లేదంటున్నారు.. ఎందుకు కుదరటం లేదు.. అసలు అడ్డుపడుతున్నది ఎవరు అని ప్రశ్నించారు. ఆలస్యమైన ఓపికతో ఉంటున్న ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు.

# వసతి గృహాలను తనిఖీ చేసినప్పుడు కడుపు తరుక్కుపోతుంది

**..స్థానిక నాయకులందరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి**
**..అన్ని ప్రభుత్వమే చేయాలంటే అవ్వదు, సామాజిక స్పృహతో అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి..**
**నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్య నాయకుల సమావేశంలో కోమటిరెడ్డి**





మునుగోడు ఆగస్టు 12 ప్రభాత వార్త వసతి గృహాలను తనిఖీ చేసినప్పుడు కడుపు తరుక్కుపోతుందని కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు రాజకీయాలలో ఉండే ప్రతి నాయకుడు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పిలునిచ్చారు. మంగళవారం మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిపై నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు..ఇటీవల ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ వసతిగృహాల సమస్యలపై పలుమార్లు ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఎన్నో సమస్యలు అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.. వెంటనే తన వ్యక్తిగత ఇంజనీరింగ్ విభాగాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ పాఠశాల వసతి గృహాలలో ఎటువంటి సమస్యలు ఉన్నాయో నివేదిక సమర్పించాలని ఆదేశించారు... గత వారం రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్న సమస్యల నివేదికను వ్యక్తిగత ఇంజనీర్లు...ఎమ్మెల్యేకు సమర్పించారు. 43 క్లస్టర్ పాఠశాలల అభివృద్ధికి, 17 రెసిడెన్షియల్ వసతి గృహాల అభివృద్ధి కోసం స్థానిక నాయకులతో కమిటీలు వేశారు. నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం ఒకటే చేస్తే సరిపోదని నాయకులందరూ అభివృద్ధిలో భాగస్వామం కావాలని అభివృద్ధి కోసం ఎలా నిధులు సమీకరించాలనే దానిపై చర్చించారు.. నా మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో నిధులు కేటాయిస్తూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నానని మర్రిగూడ మండలం లోని కస్తూరిబా బాలిక పాఠశాలలో మదనపు తరగతి గదులు కాంపౌండ్ వాల్, అదనపు బాత్రూంలు టాయిలెట్స్, నూతన డ్రైనేజీ సిస్టం లాంటి మౌలిక వసతులను కల్పిస్తున్నానని... సంపాదన ఎక్కువగా ఉన్న నాయకులు కూడా తమ వంతుగా నిధులు ఇచ్చి అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. వివిధ దేశాలకు వెళ్లి అభివృద్ధి అయిన ఈ ప్రాంతానికి చెందిన ఎన్నారైల ద్వారా కూడా నిధులు సమీకరించాలని సూచించారు.. నియోజకవర్గ అభివృద్ధిపై నాయకుల అభిప్రాయాలు ఆలోచనలు సూచనలు తీసుకున్నారు.. ఈ సమావేశంలో మన గ్రామం, మన మండలం, మన నియోజకవర్గం, మనమందరం అభివృద్ధిలో పాలుపంచుకోవాలనే ఆలోచనకు అంకురార్పణ చేశారు. సమావేశంలోని పలువురు ముఖ్య నాయకులు లక్షల రూపాయలు అభివృద్ధి కోసం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. పాత రోజులు వేరు నేటి సమాజం వేరని, మనం చేసే ప్రతి పనిని ప్రజలు గమనిస్తున్నారని అభివృద్ధి చేసిన వారికే రాజకీయాలలో కొనసాగే పరిస్థితి ఉందని అందుకే ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ తో నియోజకవర్గ అభివృద్ధిలో పాల్పంచుకోవాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు..

## హిందూ వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్

*చింతపల్లి,12ఆగష్టు,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ హిందూ వ్యతిరేక ప్రభుత్వమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు అన్నారు. మంగళవారం హైద్రాబాద్‌లో హిందూ సంఘాలు, బజరంగ్‌ధళ్, విశ్వహిందూపరిషత్ , భారతీయ జనతాపార్టీ చలో పెద్దమ్మతల్లి కార్యాక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టుచేసి పోలీస్‌శాఖ స్టేషన్‌కు తరలించడం సరైన పద్ధతికాదన్నారు. హిందూ దేవాలయాలపై కుట్రలుచేస్తూ పెద్దమ్మతల్లి ఆలయాన్నికూల్చివేస్తూ మరోస్థలాన్ని కేటాయించడాన్ని నిరసిస్తూ పెద్దఎత్తున హిందూ సంఘాలు నిర్వహించే కార్యక్రమం విజయవంతం కావద్దని ముందస్తు అరెస్టులతోటి హిందువులను, బిజెపి నాయకులు అరెస్టులు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అరెస్టుఅయినవారిలో జిల్లా కౌన్సిల్ సభ్యులు శివర్ల రమేష్, నాయకులు ఎర్ర వెంకటయ్య, బొడ్డు మహేష్, మొగిలమోని మల్లేష్, మొగిలమోని రవి, బినమోని లింగం, గడ్డి మహేందర్, తదితరులు ఉన్నారు.

## గట్టుప్పల్‌లో 17న ఉచిత కంటి వైద్యశిబిరం

*గట్టుప్పల్,12ఆగష్టు,ప్రభాతవార్త:*

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గట్టుప్పల్‌లో ఈ నెల 17వ తేదీన ఉచిత కంటివైద్యశిభిరం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ శిభిరం గట్టుప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 9గంటలనుంచి ప్రారంభమవుతుందని కంటిసమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి ఆపరేషన్ అవసరమైనవారికి అదేరోజు హైద్రాబాద్‌కు తరలించి ఉచితంగా ఆపరేషన్ చేయించి, తీసుకురావడం జరుగుతుందని, సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు సూచించారు.




## రైతు బీమాకి నేడే చివరి తేదీ

*మునుగోడు ఆగస్టు 12 ప్రభాత వార్త*

రైతు బీమాకు అర్హత కలిగిన ప్రతి రైతు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రైతు బీమాని సద్వినియోగం చేసుకోవాలని నేడే చివరి తేదీ అని చీకటిమామిడి గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి టి.వెంకటేష్ మంగళవారం ప్రభాత వార్తకు తెలిపారు. రైతు బీమాకు 18 సంవత్సరాల వయసు నుండి 59 సంవత్సరాల వయసు లోపు ఉన్న రైతులు అర్హులు అని అన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన జిరాక్స్ లు1.రైతు పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్,2. రైతు ఆధార్ కార్డు జిరాక్స్,3. రైతు నామిని ఆధార్ కార్డు జిరాక్స్, రైతు బీమా ఫామ్ నింపి రైతు సంతకము చేసి అందజేసినట్లయితే రైతు బీమా నమోదు చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.

## బోనాల పండుగకు ఎస్ఐకి ఆహ్వానం



*గట్టుప్పల్: ప్రభాతవార్త*

ఈ నెల 18న గ్రామంలో జరగనున్న శ్రీ బీరప్ప కామరాతి బోనాల పండుగకు గట్టుప్పల్ ఎస్ఐ ఎం సంజీవరెడ్డిని గట్టుప్పల్ కురుమ సంఘం సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు కుండే సత్తయ్య, నాయకులు కుండే చిన్న సత్తయ్య, బాలయ్య, శ్రీశైలం, చంద్రయ్య, బండారు శ్రీశైలం, మందుల శంకర్, బండ వేణు, కుండే రాజు, శ్రీశైలం, మహేష్ పాల్గొన్నారు

## మున్సిపాలిటీ కార్మికులకు వైద్య పరీక్షలు

*చండూరు,12ఆగష్టు,ప్రభాతవార్త:*



ప్రభుత్వం నిర్వహిస్తున్న రైసింగ్ తెలంగాణ వందరోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ కార్మికులకు మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం, మండల వైద్యాధికారి డా.మాస రాజు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. నిత్యం పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొనే కార్మికులకు వ్యాధులు సోకే అవకాశం అధికంగా ఉండటంతో వైద్యశిభిరం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చింతపల్లి,12ఆగష్టు,ప్రభాతవార్త:*



అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంశోద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరై పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని, స్వాతంత్ర్యం రాకపూర్వమే 1936 ఆగష్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థిసమాఖ్య పురుడుపోసుకున్నదని, కాశ్మీరునుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థిసంఘం ఏదైనాఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమేనని, నాటినుండి నేటివరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉధ్యమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వలవోజు శివ, నాయకులు మహేష్, శ్రీకాంత్, అరవింద్, మల్లేష్, శివ, కిరణ్, అంజలి, ఝాన్సీ . మాధవి, అనూష, శోభ, తదితరులు పాల్గొన్నారు.

# లెవెల్ కాజ్ వే పై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**కేతపల్లి ,ప్రభాతవార్త ,ఆగస్టు 12** మంగళవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి మూసి డ్యామ్ ను సందర్శించారు.నీటి పారుదలశాఖ ,ఇంజనీరింగ్ అధికారులతో మూసి ప్రాజెక్టు ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో, అలాగే ప్రాజెక్టు వద్ద ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గేట్లకు సంబంధించి, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రస్తుతం ప్రాజెక్టు నుండి బయటికి పంపిస్తున్న నీటి వివరాలను అడగగా 13000 క్యూసెక్కుల నీటిని కిందికి వదులు తున్నట్లు ఇరిగేషన్ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలు కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామం వద్ద ఉన్న లో లెవెల్ కాజ్ వే ను తనిఖీ చేశారు.మూసి నుండి ఎక్కువ నీరు విడుదల చేసినా, లేదా ఎగువ ప్రాంతాలలో కురిసే వర్షం కారణంగా నీటి ప్రవాహం ఎక్కువైతే కాజ్ వే పై నుండి నీరు ప్రవహిస్తుందని, 20 వేల క్యూసెక్కులు మూసి నుండి వదిలినప్పుడు మాత్రమే సమస్య ఉత్పన్నం అవుతుందని ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్,ఎస్ పి లు స్పందిస్తూ భీమారం లో లెవెల్ కాజ్ వే గుండా ప్రయాణం చేసే వారిని అవసరమైతే ముందుగానే అప్రమత్తం చేయాలని,భీమారం, కొప్పోలు నుండి రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వరద ప్రవాహం పెరిగినప్పుడు అవసరమైతే కాజ్ వే పై రాకపోకలు నిలిపివేసి పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మూసి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ .వెంకటరమణ, డిఇ చంద్రశేఖర్, జేఈ లు కీర్తి,కేతేపల్లి డి ఇ వాణి, ఎంపిడిఓ శ్రీనివాస సాగర్, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు




# సీఎం రేవంత్ రెడ్డి పాలనలో గురుకులాలు నిర్వీర్యం

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**కట్టంగూర్,ఆగస్టు 12, ప్రభాతవార్త,** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో గురుకులా లు నిర్వీర్యమవుతున్నాయని శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య విమర్శించారు. మంగళవారం కట్టంగూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలను మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సరైన వసతుల లేమి కారణంగా పడుతున్న అవస్థలను ఆయన ప్రత్యక్షంగా గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో తాగునీరు, వసతి గృహాలు, మరుగుదొడ్లు, భోజన సదుపాయాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు తగిన స్థాయిలో లేవని, విద్యార్థులు తమ సమస్యలను వివ రించారని, గదులకు కిటికీలు లేకపోవడం, టాయి లెట్లకు తలుపులు లేకపోవడం వల్ల ఇబ్బంది లు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సన్న బియ్యం బదులు దొడ్డ బియ్యం అందించడం, అన్నంలో నీళ్లు ఎక్కువగా ఉండటం వలన తినలేక పోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. బడుగు బలహీనవర్గాల విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని, అధికారులు కాంగ్రెస్ పార్టీకి విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేశార న్నారు. గురుకులాల విషయంలో దున్న పోతుపై వాన పడ్డట్టు ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు. కేసీఆర్ హయాంలో స్థాపించిన వెయ్యికి పైగా గురుకు లాల విద్యార్థులు నేడు ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఎంపికయ్యారని, కేసీఆర్ ప్రవేశపెట్టిన హై క్లాస్ విద్యా వ్యవస్థ వలన కొందరు విదేశాల్లో చదువుకుంటు లబ్ధిపొందుతున్నారని చిరుమర్తి వెల్లడించారు. మరికొంత మంది విద్యార్థులు ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కి దేశానికే పేరు తెచ్చారన్నారు. భావిభారత పౌరుల బంగారు భవిత నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన గురుకులాలు నేడు కాంగ్రెస్ పాలనలో అస్త వ్యస్తంగా మారాయని చిరుమర్తి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పరిస్థితి చూసి, వాళ్ళ పడుతున్న ఇబ్బందులు మమ్మల్ని ఎంతగానో బాధిస్తున్నాయని, కేవలం ప్రభుత్వ నిరక్ష్యం కారణంగా చాలామంది విద్యార్థులు చనిపోవడం దురదృష్ట కరమని ఆయన అన్నారు. ఫుడ్ పాయిజన్, పాము కాటు, ఎలుకల దాడి, విద్యుత్ షాక్ లాంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో గురుకులాల్లో సీట్ల కోసం పోటీ ఉండేది కానీ నేడు గురుకుల విద్య అంటే భయపడే పరిస్థితికి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రికి విద్యాశాఖ మంత్రిగా కొనసాగే హక్కు లేదు, వీటన్నిటికి రేవంత్ రెడ్డినే బాధ్యత వహించి విద్యార్థి లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైసింగ్ తెలంగాణ అంటున్న కాంగ్రెస్ పార్టీ ముందుగా గురుకులాలను సరిగ్గా నిర్వహించడం నేర్చుకోవాల న్నారు. కేసీఆర్ ప్రభుత్వం కాలంలో మెనూ అత్యంత నాణ్యత ప్రమాణాలతో, సమయానికి అందుబాటులో ఉండేదని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మెనూ విస్తరించిం దని గొప్పలు చెప్పుకుంటున్న, అనేక గురుకులాల్లో అది అమలు కావడంలేదని విద్యార్థులే చెబుతున్నారన్నారు. గురుకుల విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తుతో ఆట లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని చిరుమర్తి తెలిపారు.మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి వెంట మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహ గౌడ్, మాజీ సర్పంచి దాసరి సంజయ్ బాబు, మాజీ ఎంపీటీసీ మంగదుడ్ల వెంకన్న, రెడ్డిపల్లి మనోహర్, పెద్ది మల్లేష్ గౌడ్, పోగుల అంజయ్య, పోతరాజు నగేష్ పాల్గొన్నారు.

# ఘనంగా పరుశురాములు గౌడ్ జన్మదిన వేడుకలు

**చిట్యాల, ఆగస్టు 12, ప్రభాతవార్త :**

సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరుశురాములు గౌడ్ జన్మదిన వేడుకలు చిట్యాల పట్టణ కేంద్రంలో మంగళవారం సంఘం జిల్లా అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును రవీందర్ గౌడ్ నాయకులతో కలిసి కట్ చేసి పంచిపెట్టారు. జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌడ హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు పరశురాములు గౌడ్ అని ప్రశంసించారు. ఆయన నిండునూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు. ఈకార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు గిలకత్తుల నాగమణి గౌడ్, మహిళా కార్యదర్శి అనంతుల నవ్యశ్రీ గౌడ్, రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు గిలకత్తుల రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి వినయ్‌కుమార్ గౌడ్, మండలాధ్యక్షుడు పంతంగి వెంకన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి కాసుల సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఉయ్యాల మల్లేశం, పట్టణ గౌడ సంఘం నాయకుడు రేగులగడ్డ నరసింహ గౌడ్, మునుకుంట్ల శ్రీనివాసులు గౌడ్, కూనూరు శంకర్ గౌడ్, మాధగోని రమేష్ గౌడ్, నకరికంటి నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

## - లయన్ ఎదుళ్ల అంజిరెడ్డి




**చిట్యాల రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ నల్లగొండ ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమం మంగళవారం నిర్వ హించారు. ఈకార్యక్రమానికి పీఎంజేఎఫ్ లయన్ ఎదుళ్ల అంజిరెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు బాల్య దశ నుంచే క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని, ఆసక్తిగా చదివి వాటిని సాధించుకోవాలని సూచించారు. ప్రధానో పాధ్యాయులు బాణాల శ్రీనయ్య చారి మాట్లాడుతూ చదువు యొక్క అవసరం, భవిష్యత్తు పట్ల సానుకూల దృక్పథం చిన్ననాటి నుంచే కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ ఎదుళ్ల అంజిరెడ్డి పాఠశాల విద్యార్థులకు డైరీలను బహుకరించారు. ఈకార్యక్రమంలో జోనల్ చైర్‌పర్సన్ లయన్ విష్ణు కర్నాటి, లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ నల్లగొండ అధ్యక్షుడు దాసోజు శ్రీనివాసాచారి, ఖజాంచి లయన్ రవీంద్ర చారి చొక్కాల్ల, లయన్ ఎంజేఎఫ్ సామ సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు దంతూరి సైదులు గౌడ్, జి. రవీందర్ రెడ్డి, సిహెచ్. నరసింహ చారి, కవిత, జ్యోతి, విజయ, ఎన్. మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ గుడికి మరమ్మతులు చేయించిన మున్సిపల్ చైర్ పర్సన్

**ప్రభాతవార్త నకిరేకల్ 12 ఆగస్టు**



నకిరేకల్ మున్సిపాలిటీలో 14/08/2025 రోజు ముత్యాలమ్మ తల్లి బోనాల పండగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున తాటికల్ రోడ్డు నుండి ముత్యాలమ్మ గుడికి వెళ్లుటకు మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ తాటికల్ రోడ్డు తాత్కాలిక మరమ్మతులు చేయిం చడం జరుగుతుంది. అదేవిధంగా గుడి ముందు క్యూ లైన్లను,పందిరి ,కొరకు పెండల్స్ ,వేయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో 20 వ వార్డు కౌన్సిలర్ చౌగోని రాములమ్మ సైదులు ,మున్సిపల్ కమీషనర్ రంజిత్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలి



**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 12** రైతుల పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు నార్కెట్పల్లి పట్టణ నాయ కులు. మంగళవారం నార్కెట్ పల్లి పట్టణంలో గల చెరువుని పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకులతో కలిసి సంద ర్శించారు. చెరువు పూర్తి స్థాయిలో నిండుతున్న సందర్భంగా రైతులు పాడి పంటలతో సంతోషంగా, ఉండాలని, కోరుకుంటున్నామని అన్నారు. చెరువును సందర్శించిన వారిలో నార్కట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాల మంజుల (సీతక్క)సైదులు యాదవ్, నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, లింగాల యాదయ్య, జనగా శివశంకర్ తదితరులు ఉన్నారు.

# ఉత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ ఏచూరి 73వ జయంతి వేడుకలు

*నల్గొండ టౌన్ ఆగస్టు 12, ప్రభాత వార్త:*

నల్గొండ పట్టణంలోనీ 43 వ వార్డు డాక్టర్స్ కాలనీలో ఉత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ సీతారాం ఏచూరి 73వ జయంతి వేడుకలు నిర్వహించారు. అంతర్జాతీయ కమ్యూనిస్టులను ఏకం చేసిన మహా నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని ..సిపిఎం పట్టణ నాయకులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి లు అన్నారు. మంగళవారం సిపిఎం 43వ వార్డు డాక్టర్స్ కాలనీ శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారామ్ ఏచూరి 73వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంటు దృష్టికి ఎన్నో ముఖ్యమైన సమస్యలను తీసుకురావటంతో పాటు వాటిపై ప్రశ్నలు సంధించిన సభ్యునిగా రాజ్యసభలో ఏచూరి గుర్తింపు పొందారని కొని యాడారు. సమస్యలను సభ దృష్టికి తేవడానికి పార్లమెంటును అడుకోవడాన్ని ఏచూరి సమర్థించే వారిని అన్నారు ప్రజాస్వామ్యబద్ధ పాలనలో చట్టబద్ధమైన అంశమని పేర్కొంటారు. 2015 మార్చి 3న బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేసిన ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానానికి రాజ్యసభలో ఏచూరి సవరణలు ప్రతిపాదించారు. దీనిపై జరిగిన ఓటింగ్‌లో ఆయన సవరణ



ప్రతిపాదన నెగ్గింది. రాజ్యసభ చరిత్రలోనే ఇలా జరగటం నాలుగోసారి అని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా అనేక ఐక్య ఉద్యమాలను నిర్మించిన యోధుడు కామ్రేడ్ ఏచూరి అని కొని యాడారు. వారి ఆశయ సాధన కోసం కార్యకర్తలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు సర్దార్ అలీ, శాఖ సభ్యులు కుంభం లక్ష్మమ్మ, సామల ప్రసన్న, బోధనపు వెంకట్ రెడ్డి, సల్లోజు విష్ణుమూర్తి, రామకృష్ణారెడ్డి, మారయ్య, రాములు, అంజయ్య, శివమ్మ.. వనజ తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ అరెస్టులు దురదృష్టకరం

**రేవంత్ రెడ్డి పాలనలో హిందువులకు స్వేచ్ఛ లేదు..**

**అక్రమ అరెస్టులను ఖండించిన బిజెపి నాయకులు**



**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 12 :** హైదరాబాద్లోని పెద్దమ్మగుడి దగ్గర కుంకుమార్చనకు హిందూ సంఘాల పిలుపు మేరకు నల్గొండ నుండి బయలుదేరుతున్నారనే సమాచారంతో నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. నల్లగొండ వన్ టౌ,టూ టౌన్, నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న బిజెపి నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెద్దమ్మగుడి దగ్గర కూల్చి వేతలు చేపట్టడాన్ని హిందూ సంఘాలు భారీ ఎత్తున వ్యతిరేకించడం జరిగిందనీ, ఈ నేపథ్యంలో హిందూ సంఘాల పిలుపు మేరకు చేపట్టబోయే కుంకుమార్చన కార్యక్రమాన్ని అడ్డుకోవడం తెలంగాణ రాష్ట్రంలో దురదృష్టకరమన్నారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో హిందువులకు రేవంత్ రెడ్డి పాలనలో స్వేచ్ఛ లేదని నాయకులు ఆరోపించారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో బిజెపి నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి , బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ బజరంగ్దళ్ నరసింహ, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవి గౌడ్, బిజెపి నాయకులు బొజ్జ నాగరాజు, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు గుగులోతు తార, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న బిజెపి నాయకులు నిరుద్యోగులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారు.

# ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మహిళలను కోటీశ్వరుడు లను చూడడమే కాంగ్రెస్ లక్ష్యం**

**వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం**

**ఎమ్మెల్యే బాలు నాయక్**




**ప్రభాత వార్త ఆగస్ట్ 12 చందంపేట** మండలం లోని పెద్ద మూల గ్రామపంచాయతీ లో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ నల్లచలమూల 1.60 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగాకు బిటి రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం గా పనిచేస్తుంది అన్నారు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నూతన రేషన్ కార్డులు రైతులకు రెండు లక్షల రుణమాఫీ రేషన్ కార్డు లేని ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డుదారునికి సన్న బియ్యం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా తీసుకొస్తున్నట్టు చెప్పారు ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు మరోవైపు గ్రామ గ్రామ ప్రజలు అవసరమైన మోలిక సదుపాయాలను కల్పించుటకు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు తమ సేవలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు చందంపేట మండలంలోని పెద్ద మూల గ్రామపంచాయతీ నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించాడు అలాగే చందంపేట మండలంలోని క్షత్రియాల గ్రామంలో శ్రీ శ్రీ అంకాలమ్మ మ్మ దేవతకి ప్రత్యేక పూజలు నిర్వహించారు యొక్క జాతరను గత 130 ఏళ్లుగా ప్రతి సంవత్సరం ప్రజలు చాలా పెద్ద ఎత్తులో జరుపుకుంటారని తెలిపారు పాడిపంటలు ఆరోగ్య సుభిక్షంగా ఉండాలని దేవుని ఆకాంక్షించారు ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ ఏడుపుల గోవిందు దేవరకొండ మాజీ జెడ్పిటిసి మారుపాకుల సురేష్ గౌడ్ చందంపేట మండల అధ్యక్షులు జరుకుల మధ్యనాయక్ నేరేడు కొమ్ము మండల అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, ఎంపీపీ ముత్యాల సర్వయ్య యుగేందర్ రెడ్డి కాకునూరి రంగయ్య ముక్కామల వెంకటయ్య గౌడ్, కిన్నెర హరికృష్ణ సిరాజ్ ఖాన్ మహా లక్ష్మయ్య లచ్చిరాం లింగాల లక్ష్మణ్ గౌడ్ పోషమల్ల ఆంజనేయులు ఆంజనేయులు సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## అలుగు పోస్తున్న సీతాఫల చెరువు

**ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు**

**నల్గొండ రూరల్ ఆగస్టు 12, ప్రభాత వార్త:** నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు అలుగు పోస్తున్నాయి.



మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామపంచాయతీ పరిధిలోని సీతాఫల చెరువు ఇటీవల కురుస్తున్న వర్షాలకు మంగళవారం తెల్లవారుజాము నుండి ఉధృతంగా అలుగు పోస్తుంది. దీంతో దిగువన ఉన్న బూర గండి, ముత్యాలమ్మ చెరువులకు జలకళ సంతరించుకుంది. ఈ ఏడాదిలో తోలత వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఇబ్బందులు పడ్డ ఇటీవల కురుస్తున్న వర్షాలకు భూగర్భ జలాలు పెరిగి బోరు బావుల్లో నీరు సమృద్ధిగా లభిస్తుందని ఈ ఏడాది సాగుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అంతే కాకుండా చెరువులలో చేపలు పోసిన మత్స్యకారులకు కాస్త ఊరట లభించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటుపై శిక్షణ కార్యక్రమం

*నల్గొండ టౌన్ ఆగస్టు 12, ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమం క్రింద కోటి మంది మహిళలను కోటిశ్వర్లను చేసే కార్యక్రమంలో భాగంగా సంఘాలల్లో లేని మహిళలను కొత్త సంఘాలుగా ఏర్పాటు చేయడం ఇప్పటికే ఉన్న సంఘాలల్లో సభ్యులను చేర్పించడం కార్యక్రమం కొనసాగుతున్నప్పటికి ఈ నెలలో ఒక ప్రత్యేక కార్యక్రమం తీసుకోవడం జరిగింది ఈ ప్రత్యేక కార్యక్రమంలో మొదటిది వృద్ధ మహిళలను వృద్ధ సంఘాలుగా ఏర్పాటు చేయడం అంటే 60 ఇయర్స్ పై బడిన వృద్ధ మహిళలను 10 నుండి 15 వరకు ఒక సంఘంగా ఏర్పాటు చేయడం వీరికి బ్యాంకు ఖాతా ఓపెన్ చేయడం వీరికి పొదుపులు సమావేశం అలవాటు చేయడం, చేస్తూ వీరికి సంబందించిన ఆరోగ్యం మానసిక సమస్యలు ఆర్థిక అవసరాలు సామజిక అవసరాలు మరియు బ్యాంకు రుణాలు సిఐఎఫ్ రుణాలు మ్యాచింగ్ గ్రాంట్లు లాంటి ప్రభుత్వం సహాయాలు కల్పించే అవకాశం ఉంటుందని, ఈ సంఘాలు మాములు సంఘంలాగే నిర్వహించడం జరుతుందని అలాగేకొత్త వికలాంగుల సంఘాలు కూడా ఏర్పాటు చేయాలని ఒక్క వికలాంగులు కూడా సంఘాలలో కాకుండా బయట ఉండకూడదని 5 గురు సభ్యులు ఉన్నా ఒక సంఘముగా ఏర్పాటు చేయాలనీ వీరికి కావాల్సిన సదరం సర్టిఫికెట్స్ మరు పరికరాలు అమర్చడం ఆరోగ్య కార్యక్రమం సిఐఎఫ్ లోను బ్యాంకు లింకేజీ లాంటి సౌకర్యాలు కల్పించడం చేయబడుతుందని అలాగే



13 ఇయర్స్ నుండి 15 ఇయర్స్ 15 ఇయర్స్ నుండి 18 ఇయర్స్ వరకు వయసు కలిగిన బాలికలతో కిషోర భాలికల సంఘాలు ఏర్పాటు చేయాలనీ వారి వారి వయసుకు దగ్గట్టు వారికోచ్చే సమస్యలు ఈ బాలికలు మోసపోకుండా ఉండేందుకు ధైర్యం వారికీ చట్టాల పై అవగహన ఆరోగ్యం పై అవగాహనా మోసపోయినప్పుడు ఎదురుకునే ధైర్యం ఆలోచన ఎవరి వలన ఎలాంటి సమస్యలకు పరిష్కారం దొరుకుందో తెలియజేసే కార్యకమాలు నేర్పించబడుతుందని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి వ్ శేఖర్ రెడ్డి తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుంధతి డిఎంహెచ్వో నుండి పాల్గొని వివిధ రకాల వ్యాధులు వాటికీ తీసుకోవాల్సి న జాగ్రత్తలు తెలియజేసినారు. అలాగే దివ్యాంగుల డిపార్ట్మెంట్ నుండి నాగిరెడ్డి పాల్గొని దివ్యాంగులకు ఉన్నా సౌకర్యాలు, సంక్షేమ, ఋణం ఇతర ఏర్పాట్లు తెలియ జేశారు. ఇందులో అడిషనల్ డిఆర్డీవో శ్రవణ్ కుమార్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ।తీ దీశిలీ రామలింగయ్య గారు అందరూ దీశిలీ లు తిశిలీ లు దిది లు అన్ని మండల సంఖ్యా ఆఫీస్ బేరర్స్ పాలుగోన్నారు. ఈ కార్యక్రమాలు 130825 రోజు అన్ని మండలాల్లో 140825 రోజు అన్ని గ్రామాలల్లో ఈ అవగహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేసినారు.

# ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ 2025 కు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 12** కేంద్ర ప్రభుత్వం యువజనుల క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రంలో జరిగే వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ పరేడ్ 2025 క్యాంపుకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని జిల్లాలోని గల అర్హులైన వాలంటీర్ల ఎంపిక ఈనెల 21న నిర్వహించడం జరుగుతుందని ఎంజియూఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు యూనివర్సిటీ పరిధిలోని ఆయా కళాశాలలో నీ ఎన్ ఎస్ ఎస్ యూనిట్లలో ఒక సంవత్సరం పని చేయడంతో పాటు ప్రత్యేక క్యాంపులో పాల్గొన్న వాలంటీర్లు పాల్గొనాలని తెలిపారు. అదేవిధంగా ఇంగ్లీష్,హిందీ, భాషలు వచ్చి ఉండాలని, దీనితోపాటు 1.5 కిలోమీటర్ల పరుగును 10 నిమిషాల్లో వెళ్లాలని తెలిపారు. పూర్తి వివరాల కొరకు ఎన్ఎస్ఎస్ కార్యాలయంని సంప్రదించాలని సూచించారు


## అభివృద్ధి పథంలో భువనగిరి జిల్లా ఏరియా ఆసుపత్రి

భువనగిరి, ఆగస్టు 12 ప్రభాతవార్తజిల్లా ఏరియా

ఆసుపత్రిని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి, అక్కడి సౌకర్యాలు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను సమీక్షి ంచారు. భువనగిరి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి త్వరలోనే మెడికల్ కాలేజీగా అభివృద్ధి చెందేలా చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.సందర్శన సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, ఆరోగ్య సిబ్బందితో సమావేశమై, పనుల్లో నాణ్యత, పారదర్శకతపై స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. "పనుల్లో అలసత్వం, నాణ్యత లోపం ఉంటే సహించేది ప్రసక్తే లేదన్నారు .అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు .ప్రైవేట్ వ్యక్తులు ఏరియా ఆసుపత్రి వద్దకు వచ్చే రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందని, ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు."ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే వారికి భరోసా కల్పించడం వైద్యుల బాధ్యత. ప్రైవేట్ ఆసుపత్రులను ప్రోత్సహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.ఇప్పటికే జిల్లా కేంద్ర ఆసుపత్రిలో అన్ని విభాగాల వైద్య సేవలు



అందుబాటులో ఉన్నాయని, ముఖ్యమైన కొన్ని పరికరాలను త్వరలోనే అందుబాటులోకి తేవనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గతంలో రోగులను హైదరాబాద్ లేదా ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించాల్సి న పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు సాధారణ ప్రసవాలు సహా అనేక వైద్య సేవలు స్థానికంగానే అందుతున్నాయని పేర్కొన్నారు.సందర్శన అనంతరం ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశమై, ప్రస్తుత అవసరాలు, భవిష్యత్ ప్రణాళికలను సమీక్షి ంచారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా కేంద్ర ఆసుపత్రి అభివృద్ధి చెందేలా కృషి చేయాలని సూచించారు.



# భువనగిరి వార్త

## స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయాలి

బీబీనగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:



స్కాలర్ షిప్ బకాయిలనుబీ ప్రభుత్వం వెంటనే విడుదల చేయ ాలని బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు వంశీ గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పట్ల ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు సమీపిస్తున్న నేటికీ విద్యాశాఖ మంత్రిని నియమించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్ షిప్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పేద విద్యార్థులు ఉన్నత చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన తరుణంలో పెండింగ్ బకాయిల కోసం కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను పీడించే డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు.

## బీసీ రిజర్వేషన్ లపై కాంగ్రెస్ మోసం



బీబీనగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:

బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పిట్టల అశోక్ అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా అమలు చేయవలసిందేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతే జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు. విద్య, ఉద్యోగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోవడం బిజెపి ద్వంద వైఖరికి నిదర్శనం అని అన్నారు. రిజర్వేషన్ల కొరకు ఇంతకైనా తెగిస్తామని ప్రగల్భాలు పలికిన పలికిన కాంగ్రెస్ ఢిల్లీలో ధర్నాతో సరిపెట్టుకుందని అన్నారు. ఢిల్లీ ధర్నాలో బీసీ రిజర్వేషన్ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడంతో ఎంతవరకు సమంజసమని అన్నారు. బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ బిజెపిలో దొంగనాటకాలు ఆడుతున్నాయని అన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం శాతం చట్టబద్ధత కూడిన రిజర్వేషన్లు తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమృతం కుమార్, గుంటుపల్లి లక్ష్మీ నారాయణ, దేవరుప్పల పృథ్వీరాజ్, బోయిన కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, ఎర్రోళ్ల బాలరాజు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

వలిగొండ ఆగస్టు 12 ప్రభాతవార్త:



స్థానిక శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను మండల కేంద్రంలోని అభయ హాస్పిటల్ యజమాని సుంకోజు చంద్రమోళి మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ అందివ్వగా మంగళవారం క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఇటువంటి దాతల సహకారం ప్రభుత్వ విద్యా రంగానికి ఎంతైనా అవసరమని, దీనివల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాలను మెరుగుపర్చుకుని భవిష్యత్తులో గొప్ప క్రీడా కారులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందని ,విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిన దాతను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి గండమల్ల స్వామి రాజ్, ఉపాధ్యాయులు పోలెపాక నాగేందర్, సైదారెడ్డి, గోపి, శ్రీనివాస్, శివాజీ, మల్లేశం, నవీన్ కుమార్, గులాం జిలానీ, లింగయ్య, స్వామి, వేంకటేశం, వేంకటేశ్వర్లు, విజయ నిర్మల, లక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.

# మునిపంపులలో ధ్వంసమైన రోడ్లను మరమ్మత్తు చేయాలి

రామన్నపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త

మండలంలోని మునిపంపుల గ్రామంలో అస్తవ్యస్తంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న గుంతల రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేసి సమస్య పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు, ప్రజలతో కలిసి ధ్వంసమైన రోడ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల మూలంగా గ్రామంలో రోడ్లు ధ్వంసమై పెద్ద పెద్ద గుంతలుగా మారి వర్షం నీటితో చెరువును తలపిస్తుందన్నారు. రోడ్డు మొత్తం బురదమయంగా తయారై చిత్తడి చిత్తడిగా మారి కనీసం నడవలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ విగ్రహం వద్ద గ్రామ పంచాయతీకి చెందిన డ్రైనేజీపై రోడ్డు కుంగడం మూలంగా పెద్ద రంధ్రం రోడ్డు మధ్యలో పడడంతో ద్విచక్ర వాహనాలతో ప్రమాదాలు జరుగుతున్నయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, శాఖా కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్,



నాయకులు గంటెపాక శివకుమార్, బూడిద బిక్షం, తొలుపునూరి చంద్రశేఖర్, జోగుల శ్రీనివాస్, ఎండి మైనొద్దీన్, గునుగుంట్ల సత్యనారాయణ, జంపాల ఉమాపతి పులిపలుపుల నాగార్జున, మేడి భాషయ్య, కుక్కడపు స్వామి,జోగుల సాయికుమార్, పొన్న ఉప్పలయ్య,బత్తిని సందీప్, బొడ్డుపల్లి సంధ్య, ఖమ్మంపాటి ఉప్పలయ్య, శ్రీకృష్ణ,తుర్కపల్లి నరేష్, ఆకుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 12 ప్రభాతవార్త:

సీఎం సహాయనిధి పేదలకు ఒక వరం లాంటిదని తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మండల కేంద్రంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన కన్నవేణి దిలీప్ కు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.22500 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ వస్తుపుల ఎల్లయ్య, ఘర్షకోట శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.



## కొండమడుగు పి హెచ్ సి సందర్శించిన కేంద్ర వైద్య బృందం

బీబీనగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:



మండలంలోని కొండమడుగులో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డాక్టర్ స్వదేశ్ ప్రసాద్, ఫైజల్ ఢిల్లీ బృందం మంగళవారం సందర్శించారు. జాతీయ స్థాయిలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని, రికార్డులను పరిశీలించారు. మహాదేవపురం గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర కార్యక్రమ నిర్వాణ అధికారి డాక్టర్ జోష్న, డేవిడ్, జిల్లా ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ కె. రామకృష్ణ, వైద్యాధికారి జి.ఆర్. శ్రవణ్ కుమార్, డాక్టర్ రమాదేవి, డాక్టర్ మనిషా లతోపాటు ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం:

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 12 ప్రభాతవార్త:



మండల పరిధిలోని మొరిపిరాల గ్రామంలో ముప్పిడి లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగఢ సానుభూతి తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దసాని లక్ష్మీ నారాయణ, మాజీ సర్పంచులు బద్దం వెంకటరెడ్డి, వంజాల స్వామి నాయకులు ముప్పిడి రాజయ్య, ముప్పిడి స్వామి, ముప్పిడి రవి, ముప్పిడి మహేష్ గంగారం సాయి, ముప్పిడి సాయి, ముప్పిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలి

మిర్యాలగూడ.ఆగస్టు ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలో పెండింగ్లో ఉన్న అంతర్గత డ్రైనేజీ పనులను, వాటర్ సప్లై పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 17 మున్సిపాలిటీలలో సుమారు 1200 కోట్లతో అంతర్గత డ్రైనేజీ వాటర్ సప్లై పనులను ఏడాది క్రితం ప్రారంభించారని. ఆ పనులు నత్తనడకన సాగుతున్నాయని వెంటనే పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో అంతర్గత డ్రైనేజీ పనుల కోసం రోడ్లను తోవ్వారని అలాగే వదిలేయడం తో గుంతల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మ్యాన్ హోల్లు రోడ్లపై అడ్డంగా ఉన్నాయని దాని కారణంగా వాహనదారులు ప్రమాదాల గురవుతున్నారని పేర్కొన్నారు. వాటర్ పైప్ లైన్ ల కోసం తవ్వి వదిలేసారని వెంటనే వాటిని పూర్తి చేయాలని కోరారు. ప్రస్తుత వర్షాకాలం నడుస్తున్నందున విష జ్వరాలు



ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా పాగింగ్ చేయాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, సిఐటియు జిల్లా నాయకులు గుణగంటి రామచంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, చారి, వాడపల్లి రమేష్ , బాషా తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా పుట్టల జానయ్య

వేములపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త



దళిత జర్నలిస్టుల ఫోరం నల్గొండ జిల్లా అధ్యక్షులుగ వేములపల్లి మండల కేంద్రానికి చెందిన పుట్టల జానయ్య ను నియమిస్తున్నట్టు దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.డేవిడ్ రాజ్ కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ జానయ్య మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యతను నాపై నమ్మకంతో ఉంచినందుకు అహర్నిశలు కష్టపడి జిల్లాలోని దళిత జర్నలిస్టుల సమస్యలపై అణువణువు పోరాడుతూ అందరినీ ఏకతాటిపై తీసుకువస్తానని అన్నారు. సెప్టెంబర్ లో జరగబోయే దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి తన వంతు సహాయంగా కష్టపడతానని అన్నారు. అదేవిధంగా మరొకసారి దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశ పోగు జాన్. ప్రధాన కార్యదర్శి ఏ.డేవిడ్ రాజ్ కి ధన్యవాదాలు తెలిపారు

# విధానంపై అవగాహన కలిగి ఉండాలి

మిర్యాలగూడ. ఆగస్టు 12 ప్రభాతవార్త

ఆరోగ్యంగా ఉండాలంటే రోజు తగినంత పౌష్టికాహారం తీసుకోవాలని జనవిజ్ఞాన వేదిక జాతీయ సలహాదారు డాక్టర్ ముప్పా రామారావు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల బాలికల కళాశాలలో జనవిజ్ఞాన వేదిక,సమూహ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిచయం శాస్త్రీయ దృక్పథంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పా రామారావు మాట్లాడుతూ మహిళల్లో రక్త హీనత లేకుండా ఉండాలంటే రోజువారీ ఆహారంలో ఆకు కూరలు, గుడ్లు, పప్పు మొదలగు ఐరన్, ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ్ మాట్లాడుతూ స్త్రీలు రాజ్యాంగంలో పొందుపరిచిన స్వేచ్ఛ సమానత్వం



సమాన అవకాశాలని అంది పుచ్చుకోవాలన్నారు. సమూహ రైటర్స్ ఫోరం నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో 51 ఏ హెచ్ ప్రకారం ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్. ప్రిన్సిపల్ సరితా రెడ్డి, అధ్యాపక బృందం. విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ 90 వ వార్షికోత్సవం

వేములపల్లి, ఆగస్టు 12ప్రభాతవార్త



ఏఐఎస్ఎఫ్ స్థాపించి 90 సంవత్సరాలు నిండిన సందర్భంగా మంగళవారం మండల కేంద్రం లోఏఐఎ స్ఎఫ్ మాజీ కార్యదర్శి జిల్లా యాదగిరి జెండా ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభూమి విముక్తికై పోరాడిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని భారతమాత బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థి అమరవీరులు బలిదానం చేసినా ఘనమైన చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు, నేటికీ విద్యార్థుల పక్షాన నిలబడి హాస్టల్ స్కూల్స్ కాలేజీలలో అన్ని సౌకర్యాలను కల్పించాలని నిరంతరం విద్యార్థుల పట్ల పోరాటాలు నిర్వహిస్తున్నది ఏఐఎస్ఎఫ్ అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యశ్వంత్ బొస్క పరమేష్ శివశంకర్ కార్తీక్ లోకేష్ సాత్విక్ ఇర్ఫాన్ మనీ గణేష్ మనోజ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని ఎంఈఓ రామావత్ రవి నాయక్ అన్నారు. మండలంలోని చెన్నాయి పాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాలు, సాకుపాధ్యాయులు శ్రీనివాసుల దాతృత్వంతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శుభసంత ఖర్చులతో పాండిస్తున్న టై, బెల్ట్ లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుశిక్షి తులైన ఉపాధ్యాయుల చదించే నాణ్యమైన,గుణాత్మక విద్యతోపాటు విద్యార్థులకు అభివృద్ధి కలిగిన పలు రంగాలలో వారిని తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషితో పాటు కార్పొరేట్ స్థాయిలో అందించే



విద్యతో మంచి జీవితానికి పునాది వేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. అనంతరం ప్రభుత్వం అందించే రెండవ జత ఏకరూప దుస్తులనుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, ఉపాధ్యాయులు మాలోతు దశరథ నాయక్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

మిర్యాలగూడ ఆగస్టు 12 ప్రభాతవార్త:



సమాజం విద్యార్థినిలు, మహిళల పట్ల గౌరవంగా ఉండాలని, వారి భద్రతే షీ టీం లక్ష్యమని షీ టీం ఏ ఎస్ ఐ నందిపాటి ప్రభాకర్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు షీ టీం సీఐ కరుణాకర్, ఎస్పై వెంకటేశ్వర్లుల ఆదేశాల మేరకు నిర్వహించిన సీ టీమ్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వాటి వినియోగంతో జీవితాలతోపాటు,ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. కుటుంబంలో ఎవరికైనా గంజాయికి బానిస అయితే వాటి పరిణామాలు ఎలా ఉంటాయో విద్యార్థులకు వివరించారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైన తల్లిదండ్రుల తర్వాత గౌరవించబడే గురువుల స్థానాన్ని, ముఖ్యంగా మహిళా గురువులను గౌరవించాలన్నారు. విద్యార్థి దశలోనే విద్యార్థులు తమ జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా, తరగతి గదిలోనే తమ భవిష్యత్తును రూపుదిద్దుకునేలా చూడాలన్నారు. విద్య తో పాటు ఇతర రంగాల్లో విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా సామాజిక సేవలో పాల్గొనాలన్నారు. షీ టీం ద్వారా అందిస్తున్న పలు కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమ్లా నాయక్, ఉపాధ్యాయులు కృష్ణ కాంత్, బీసీ నాయకులు చేగొం డి మురళి యాదవ్

# చివరి భూములకు నీరు అందించాలి

మిర్యాలగూడ. ఆగస్టు 12 ప్రభాతవార్త



నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో ఉన్న ఎత్తిపోతల పథకాల చివరి భూములకు సాగు నీరు అందించాలని తెలంగాణ లిఫ్ట్ రైతుల సంఘం అధ్యక్షులు పాదూరి శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయ బావుల మోటర్లు కు కలిపి ఒక్కటే లైన్లు ఉండటం వలన వ్యవసాయ బావులకు మాదిరిగానే, లిఫ్టులకు 9 గంటలు విద్యుత్ అందించేవారు. దీంతో చివరి ఆయకట్టుకు నీరు అందకుండా పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో చివరి భూములకు నిరందించే కొరకై అనేక పోరాటాలు చేసి అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి ఎన్ఎస్పీ శాఖ నిధుల ద్వారా సబ్స్టేషన్ల నుండి నేరుగా ప్రతి లిఫ్టుకు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారన్నారు. దీంతో చివరి ఆయకట్టుకు సాగు నీరు అందక చివరి భూముల బీడ్లుగా మరే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే లిఫ్టులకు ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు సైనా తొలగించాలని, లేకపోతే లిఫ్టులకు ప్రత్యేక లైన్లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులు స్పందించి లిఫ్టులకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేసి నిరంతరం కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని లిఫ్టు రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు కందుకూరి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిలుట్ల సైదులు, భాషా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులపై నిరసన గళం

త్రిపురారం ప్రభాతవార్త.



ప్రజాస్వామ్యంలో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, వాక్ స్వాతంత్రాన్ని హరించే ప్రభుత్వ చర్యలను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రేమడాల రమేష్ అన్నారు. హైదరాబాద్ లోని పెద్దమ్మ గుడి దగ్గర ప్రభుత్వం కూల్చివేతలు చేపట్టడాన్ని భారీగా వ్యతిరేకించడం జరిగిందని, అందులో భాగంగా అక్కడికి పార్టీ శ్రేణులు వెళ్తాయని భావించిన పోలీసులు ముందస్తుగా వారిని అరెస్టు చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సంఘాల పిలుపుమేరకు చేపట్టబోయే కుంకుమార్చన కార్యక్రమాన్ అడ్డుకోవడం శోచనీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వహాయంలో ప్రజలకు స్వేచ్ఛ లేదని, నిరసన చేసే హక్కును హరించే ప్రభుత్వ చర్యలను ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మెరుగు మహేష్, మల్లికార్జున్, హుస్సేన్, మధు, సాయి, రాము, శ్రీకాంత్, శోభన్ తదితరులున్నారు

# పెంచిన ఆర్టీసి టికెట్ల ధరలను తగ్గించాలి

**నేరేడుచర్ల మిర్యాలగూడ టికెట్ల ధరలు పునః సమీక్షించాలి**

**సిపిఐ నేత ధనుంజయ నాయుడు**

**నేరేడుచర్ల,ఆగస్టు12,ప్రభాతవార్త:**

నేరేడుచర్ల మిర్యాలగూడకు పెంచిన ఆర్టీసీ టికెట్ల ధరలను తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మిర్యాలగూడ డిపో మేనేజర్ ఆర్ టి సి ఎండీ సజ్జనార్ లను కోరారు.మంగళవారం నేరేడుచర్లలో పట్టణ ప్రజా సంఘాలకు చెందిన నాయకులతో కలిసి ఆర్టీసి బస్సు ముందు నిలబడి నిరసన తెలియజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల నుండి మిర్యాలగూడకు 15 కిలోమీటర్ల దూరాని కి పల్లె వెలుగు బస్సు చార్జీ 50 రూపాయలు, ఎక్స్ ప్రెస్ చార్జీ 60 రూపాయలుగ డీలక్స్ చార్జీ 70 రూపాయలు లగ్జరీ బస్సు చార్జి 95 రూపాయలు వసూలు చేస్తున్నారని అదే నేరేడుచర్ల నుంచి కోదాడకు 35 కిలోమీటర్ల దూరంకి కేవలం 40 రూపాయలు చార్జి మాత్రమే వసూలు చేస్తున్నారని తక్కువ దూరానికి అధిక చార్జీలు ఎక్కువ దూరానికి తక్కువ ఛార్జీలు వసూలు చేయడం విస్మయంగా ఉందన్నారు. వెంటనే ఆర్టీసి ఎండి సజ్జనార్ జోక్యం చేసుకొని టిక్కెట్ల ధరలను పరిశీలన చేసి నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడకు 30 రూపాయలు చార్జీ మాత్రమే వసూలు చేయాలని, ఉచిత ప్రయాణం చేసే మహిళల కోసం ప్రత్యేక బస్సులు వేయాలని ఆ బస్సులోనే ఉచిత ప్రయాణం కొనసాగేలా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు రాపోలు నవీన్, నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి ,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సామాజిక కార్యకర్త యారవ సురేష్ ,తక్కెళ్ళ నాగార్జున ,రామ్ సైదులు, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్,ఎస్.కె నాగుల్ మీరా, బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# ముత్యాలమ్మ జాతరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆహ్వానం

**హుజూర్‌నగర్‌టౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**



హుజూర్‌నగర్ పట్టణంలో అంగరంగ వైభవంగా ప్రతి ఏడాది నిర్వహించే అతిపెద్ద గ్రామ దేవతల జాతర అయిన ముత్యాలమ్మ జాతరకు రావాలని నిర్వ హణ కమిటి నాయకులు మంగళవారం హైద్రాబాద్‌లో పౌరసరఫరాలు, భారీ నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ముఖ్యంగా తాగునీటి వసతి కల్పించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసే విధంగా పోలీస్ అధి కారులను ఆదేశిస్తానని తెలిపారు. జాతరకు ప్రతి ఏడాది మాదిరిగా తప్పకుండా హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వహణ కమిటి సభ్యులు తండు ప్రసాద్, కంచర్ల అరవిందరెడ్డి, వేముల నర్సయ్య, బెల్లంకొండ అమర్, పశ్య శ్రీనివాసరెడ్డి, పేరం నర్సింహ, రాంశెట్టి రాము, చింతకాయల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులంతా క్రీడారంగంలో శ్రద్ధ చూపాలి

**మేళ్లచెరువు ఆగస్టు 12 ప్రభాతవార్త:**



మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం భారత స్వాతంత్ర్యదినోత్స వ కార్యక్రమాల్లో భాగంగా క్రీడల పోటీలను ప్రధానోపాధ్యాయులు భూక్య రాములునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా చదువులతోపాటు క్రీడారం గంలో కూడా శ్రద్ధ చూపాలని, క్రీడారంగంలో ఉన్నత స్థానాలకు చేరిన విద్యార్థులకు అనేక అవకాశాలు, అనేక ఉపయోగాలు ఉన్నాయని అన్నారు.ఈకార్యక్రమాలలో గంధం రంగారావు, కొట్టె రవీంద్రరావు,పిన్ని మధు,అర్వపల్లి హనుమంతరావు, రహీనాబేగం, ఉయ్యాల నాగేశ్వరరావు, భాస్కర్‌రావు, బాలాజీ, బొగ్గరపు మదన్‌మోహ నగుప్త,అరుణకుమారి,చంద్రశేఖర్, ఉపేందర్‌తోపాటు స్కూల్ కమిటి సభ్యులు,అధిక సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 12 ప్రభాతవార్త:**



సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.37,500ల చెక్కును మంగళవారం లబ్ధిదారుడు పోతబత్తిని సోమయ్యకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.డి.అజీజ్‌పాషా, కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషితో అనేక మంది పేద వర్గాలకు సిఎం సహాయనిధి ఆర్థిక సహాయం అందుతుంద న్నారు. పేదలందరికీ కార్పొరేట్ వైద్యం చేసుకున్న సందర్భంలో కొంత మొత్తం ఆర్థిక చేయూతగా సిఎం సహాయనిధి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లయ్య, బొడ్డు గోవిందరావు, ముశం సత్యనారాయణ, పోతబత్తిని శ్రీను, సంజీవ్‌గాంధీ, దగ్గుపాటి నాగరాజు, నరేష్,గుంజా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తడి చెత్త పొడి చెత్త పై అవగాహన ర్యాలీ

**నేరేడుచర్ల ,ఆగస్టు 12 ,ప్రభాతవార్త :**

నేరేడుచర్ల మున్సిపాలిటీ లో100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 72వ రోజుమంగళవారం స్థానిక 3వ వార్డులోని పోస్టాఫీస్ రోడ్ నందు తడి,పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు, డెంగ్యూ మలేరియాపై ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. పోస్టాఫీస్ రోడ్ నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి 73వ జయంతి

**హుజూర్‌నగర్ రూరల్,ఆగస్టు 12, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి జయంతి వేడుకలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి చేసిన సేవలు మరువలేనివని , ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో రోడ్లు ,డ్రైనేజీ సరిగా లేక వర్షాలకు మురుగునీరు ఇళ్లల్లోకి చేరి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, వెంటనే గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు లేని చోట నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర ,మాడూరి నరసింహాచారి,తంగెళ్ల గోపరాజు,శశికళ,కట్టా కృష్ణారావు,పారువల్లి శ్రీనివాస్, బిందు వెంకటేశ్వర్లు , నూకలఅంజయ్య, కట్ల గోపాలరావు, అన్నపూర్ణ, మల్లేశ్వరి, ఉదయగిరి, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక పారాయణములు, పాలాభిషేకములు

**మేళ్లచెరువు ఆగస్టు 12 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో మంగళవారం శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా సామూహిక హనుమా చాలీసా పారాయణములు,కుంకుమార్చనలు,శ్రీవిష్ణు సహస్రనామ పారాయ ణములు, పాలాభిషేకము లు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు అత్యంత ఘనంగా జరిగాయి.ఈకార్యక్రమాల్లోసుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చట్టసభలో బిసిలకు 42 శాతం భద్రత కల్పించాలి

**మేళ్లచెరువు ఆగస్టు 12 ప్రభాతవార్త:**



మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం సిపిఎం మండలశాఖ ఆధ్వర్యంలో సిపిఎం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు బిసిలకు చట్టసభలో 42 శాతం భద్రత కల్పించాలని కోరుతూ తహసిల్దార్ రాజేందర్‌రెడ్డికు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు, భావన ఆదినారాయణ,బద్దుల, గుండు సైదులు, నర్సింహారావు, శంకర్,హుస్సేన్, నరేష్, శంభయ్య,వీరయ్య,నర్సమ్మ,స్వామితోపాటు మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

**హుజూర్ నగర్ రూరల్ ,ఆగస్టు 12, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో మంగళవారం క్షేత్ర పాలకుడు శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకము ఘనంగా నిర్వహించారు. అర్చకులు స్వామివారికి 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్,వేముల నరసింహారావు,కోలా కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, మేరిగా కవిత, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, లక్ష్మీనరసయ్య , నాగమని, శ్రీనివాసచార్యులు, కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా, సురభి సైదులు, అరుణమ్మ, నరసమ్మ,భానుమతి,కావ్య, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి.



**.ఆలేరు ఆగస్టు 12 ప్రభాతవార్త**

ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆలేరు పట్టణంలో ఇందిరా కాంగ్రెస్ కార్యాలయం లో ఆలేరు మండల అధ్యక్షులు బండపల్లి మహేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కొన్ని రాష్ట్రాలలో దొంగ ఓట్లతో చలామణి అవుతూ ఒకే ఇంటి నెంబర్ పై 30 మంది కుటుంబ సభ్యులను సృష్టించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆరోపించారు.. రాహుల్ గాంధీ వీడియో రిలీజ్ చేయడం వలన దేశంలో ఉన్న ఎలక్షన్ కమిషనర్ వెంటనే స్పందించలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జులు చంద్రిక, కో ఇన్చార్జి యశ్వంత్, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, ఎలిమినేటి సురేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ,జిల్లా జనరల్ సెక్రెటరీ, ఆమోద్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ, రమేష్, వరుణ్ గౌడ్, ఉట్కూరు సురేష్ గౌడ్, శ్రీశైలం, యాదేశ్ , అసెంబ్లీ అధ్యక్షులు, బుగ్గ మహేష్, భూమళ్ళ మహేష్, , ఉపాధ్యక్షులు అందే అ ఖిల్ ,, రాజపేట మండల అధ్యక్షులు బల్ల మహేష్, తుర్కపల్లి మండల అధ్యక్షుడు పల్లెపు రమేష్, బొమ్మలరామారం అధ్యక్షులు, శ్రవణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు, మోటకొండూర్ జూకంటి మధు, గుట్ట ఉపాధ్యక్షులు, మోటే అరవింద్, యూత్ కాంగ్రెస్ నాయకులు, చిలుకూరి సురేష్, కోరుటూరు సతీష్, శివశంకర్, గండికోట సంతోష్, గంధ మల్ల నవీన్, అబ్బసాని బాలరాజు, సురేష్ ,శ్రీకాంత్, భరత్, నర్సింగరావు, పాల్గొన్నారు.

## ఆగస్టు 15న ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలి



**తుర్కపల్లి, ఆగస్టు 12 ప్రభాత వార్త**

ఆగస్టు 15న ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేశం అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా మండల కన్వీనర్ మోత్కుపల్లి బిక్షపతి, కో కన్వీనర్ గుగులోతు మోహన్ నాయక్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ సందర్భంగా దాసరి మల్లేశం మాట్లాడుతూ 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా భారతదేశ శక్తిని తెలియజేసిన సైనికుల త్యాగానికి ప్రతీకగా నిలిచిన ఆపరేషన్ సింధూర యొక్క విజయానికి గుర్తుగా ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తమ దేశభక్తిని చాటుకోవాలని అన్నారు. స్వతంత్రం రాకముందు భారతదేశం బ్రిటిష్ వారి పాలనలో బందీగా ఉంది అలాంటి భారతమాత ధాన్య సుంకలాలను చేదించడానికి స్వతంత్ర సమరయోధులు తమ మానప్రాణాలు త్యాగం చేయడం వలన భారతదేశానికి స్వతంత్రం సిద్ధించిందని అన్నారు. 1947 ఆగస్టు 14వ తేదీన విభజన చేయడం వలన పాకిస్తాన్లోని లాహోర్ పట్టణంలో ఉన్న హిందువులను తలలు నరికి ఆడవారి మానప్రాణాలను పసిపిల్లలను కూడా ఊచకోత కోసి రైల్లో వేసి భారత్కు పంపించడం జరిగిందని అన్నారు. ఆనాడు విభజన గాయాన్ని స్మరిస్తూ ఇకనైనా దేశ ప్రజలు సంకటితమై దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్. రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నరేందర్ నాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా ,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బానోతు శంకర్ నాయక్, పెండెం నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శి బినారం కనకయ్య, ఉపాధ్యక్షుడు తాడికొండ నరసింహులు, ఆకుల భాస్కర్ ఆకుల, శీను ,మండల అధికార ప్రతినిధి కందుకూరి వేణు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చిలుకూరి రమేష్, అశోక్ కుమార్, శ్రీకాంత్ నాయక్,బినారం నర్సింలు, మేకల గణేష్, గాదె కృష్ణ, పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి అండగా రాష్ట్ర కురుమ సంఘం



**ఆలేరు ఆగస్టు 12 ప్రభాతవార్త**

బాధిత కుటుంబానికి రాష్ట్ర కురుమ సంఘం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం లు అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎగ్గిడి సంపత్ అనే కాపరి ఇటీవల వంద గొర్రెలు కుక్కల దాడిలో మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం సంఘం తరపున లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం, వస్పరి శంకరయ్య,ఏ ఎం సి డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, గొర్లకాపరి సంఘం జిల్లా డైరెక్టర్ జెల్లీ నర్సింహులు,జిల్లా అధ్యక్షులు గవ్వల నర్సింహులు, రాష్ట్ర ఓ బి సి మెంబెర్ ఎగ్గిడి శ్రీశైలం, రవి, మల్లెల శ్రీకాంత్,జుకంటి ఉప్పలయ్య,ఎగ్గిడి శ్రీనివాస్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి పైన ఆగస్టు 15న జాతీయ జెండా ఆవిష్కరణ చేయాలి



**మోటకొండూర్ ఆగస్టు 12 ప్రభుత్వ వార్త**

ప్రతి ఇంటిపై ఆగస్టు 15 శుక్రవారం రోజు జాతీయ జెండా ఆవిష్కరణ చేయాలని పోచంపల్లి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సురకంటి రంగారెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలో మంగళవారం జాతీయ పార్టీ పిలుపు మేరకు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగు యాత్రలో భాగంగా మండల కన్వీనర్ గాజుల ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం జాతీయ జెండాలతో బైకు ర్యాలీ నిర్వహించారు అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రతి పౌరుడు భారతదేశ అభ్యున్నతికే పాటుపడాలని భారతదేశ సంస్కృతిని కాపాడాలని జాతీయ జెండా ని గౌరవించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పీసరి తిరుమల్ రెడ్డి, తండా కృష్ణ, అనంతుల పాండు రంగారెడ్డి, చిర్ర రవీందర్, గాజుల బాలరాజు,పల్లా జితేందర్ రెడ్డి, మల్గా అశోక్, పేర బోయిన నరేష్, సుల్తాన్, మహేందర్, జివికపల్లి శ్రీను, మల్లం కృష్ణ, రేగు ఇస్తారి, గాద గాని శ్రీకాంత్, గాజుల సోమశేఖర్, జస్వంత్, పుల్లే మధు, సాగర్, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య.

**ఆలేరు ఆగస్టు 12 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని బీసీ కోఆర్డినేటర్ చైర్మన్ సుధా గాని హరి శంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణం వై ఎస్ ఎన్ గార్డెన్లో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనా రాయణతో కలిసి ఆయన బాట షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై భరోసా కల్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఉంటాయ న్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లోనే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని 16 గ్రామాలలో ప్రాథమిక, జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాలలు, యు పి ఎస్ పాఠశాల లతో సహా 2167 మంది విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలగా విద్యాధికారి శ్రీమతి లక్ష్మీ , బిసి పొలిటికల్ జె.ఏ సి సమన్వయకర్త బందారపు నర్సయ్య గౌడ్ ,ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల, సత్యవతి , వెంకటయ్య ,బిసి పొలిటికల్ జె.ఏ సి నాయకులు బయ్య వెంకటేశ్వర్లు, యాదవ్, బొడ్డుపల్లి చంద్రశేఖర్, కొట్ల వాసుదేవ్ పాల్గొన్నారు.




## రాజపేటలో భారీ తిరంగా ర్యాలీ



**రాజాపేట ఆగస్టు 12 ప్రభాతవార్త**

రాజాపేట మండల కేంద్రంలోని హై స్కూల్ విద్యార్థులు తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులు జాతీయ జెండాలు ధరించి దేశభక్తిని చాటుకుంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద బిజెపి నాయకులు మాట్లాడారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రచ్చ శ్రీనివాస్ మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటం, సమరయోధుల జీవిత చరిత్రలను ఉపాధ్యాయులు విద్యార్థులకు నిత్యము తెలపాలన్నారు. మండల అధ్యక్షులు మేకల రమేష్, రచ్చ శ్రీనివాస్ పాల్గొని ఉపన్యాసం చేసి విద్యార్థులకు తెలియని ఎన్నో కొత్త విషయాలు చెప్తూ వారిని చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కార్యక్రమ కన్వీనర్ బూరెళ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్, కుమ్మరి లక్ష్మన్, పుట్ట వీరయ్య, మెండు భగవాన్ రెడ్డి, బొంగోని నర్సయ్య, కాకల్లా నవీన్, చాపురం శ్రీశైలం, ముత్యం రాజు, భీమనపల్లి రమేష్,కటికం నగేష్, పారుపల్లి సంజీవ రెడ్డి, కొల్లూరి రమేష్, బూర్గు వెంకట్, సోమసాని చెంద్రమోహన్, కటికం నర్సిములు, వెంకటేష్ చారి, భానుప్రకాష్ కార్యకర్తలు, జాతీయ వాదులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా మహిళా అధ్యక్షురాలు హౌస్ అరెస్ట్

**రాజాపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త**



రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి చంద్ర ను హైదరాబాద్ లో మంగళవారం పోలీసులు తన ఇంటి వద్ద హౌస్ అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్ లో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాసం మంగళవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చన లలితా పారాయణం కార్యక్రమాలకు బయలుదేరుతున్న సమయంలో అరెస్టు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ లో హిందూ దేవాలయాలకు, హిందువులకు రక్షణ కరువైందని వాపోయారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించడమే నేరమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయాల్లోకి వెళ్తే హౌస్ అరెస్ట్ చేయడం సిగ్గుచేటని హిందుత్వాన్ని కించపరిచినట్టు అని ఆగ్రహం వ్యక్తం చేశారు... ఇకనైనా తెలంగాణలో జీవిస్తున్న హిందువులు మేల్కోవాలని ఆలయాలను కాపాడుకునే బాధ్యత అందరికీ ఉంటుందని గుర్తు చేశారు.. ఆలయాల జోలికి వస్తే ఊరుకునేది లేదని పెద్ద ఎత్తున తిరుగుబాటు జరుగుతుందని రేవంత్ రెడ్డి సర్కార్కు సవాల్ విసిరారు..

## పశువైద్యశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

**ఆలేరు ,ఆగస్టు 12 ప్రభాత వార్త**



ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని సబ్ సెంటర్ పశువైద్యశాలను మంగళవారం జిల్లా హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ పెండెం శ్రీనివాస్ ను గ్రామ పశుసంపద గురించి, గొర్రెలలో నీలి నాలుక వ్యాధి టీకాల గురించి, పాల ఉత్పత్తి ఎలా ఉందని, ఎన్ని ప్రభుత్వ పాల సేకరణ కేంద్రాలు ఉన్నాయని, పాలకు ధర ఎలా వస్తుందని, మందుల సరఫరా ఎలా జరుగుతుందని, సీజనల్ వ్యాధులకు టీకాలు ఇచ్చారా, పశువులు, గొర్రెలు ,మేకలకు ఎలాంటి వ్యాధులు వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులకు వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని రైతులను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు




## తుంగతుర్తి నియోజకవర్గంలో భారీ వర్షం

**తిరుమలగిరి ఆగస్టు 12 ప్రభాతవార్త.**

తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి నాగారం అరవపల్లి తుంగతుర్తి మద్దిరాల నూతనకల్ మండలాలలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి వానకాలం ప్రారంభమై మూడు నెలలు గడిచిపోయినప్పటికీ ఇప్పటివరకు వర్షాలు పడకపోవడంతో రైతులు అయోమయంలో పడ్డారు ఇప్పటివరకు వరి పంట 30!! కూడా పెట్టలేదు మెట్ట మాత్రం అడప దడపా పత్తి మాత్రమే వేసుకున్న ఏమాత్రం రైతులలో ఆనందం లేకపోయింది వరణదేవుడు కనికరిస్తే రాత్రికి రాత్రే చెరువులు కుంట నుండి అలుగులు పోస్తున్నాయివిషయం తెలుసుకున్న తాసిల్దార్ సంఘటన స్థలానికి చేరుకొని నేషనల్ హైవే వారితో మాట్లాడి మోరీలు వేయించి నీరును వెళ్ళేటట్టు ఏర్పాటు చేసి ట్రాఫిక్కు ఎలాంటి



అంతరాయం ఏర్పడకుండా ఏర్పాటు చేశారు ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు ఫోన్ చేయవచ్చునని ఆయన అన్నారు. ఆయన వెంట డిప్యూటీ తాసిల్దార్. జానీ మమ్మద్ పంచాయతీ కార్యదర్శి కారోబార్ రాజు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## 15 న నూతన జిల్లా గ్రంథాలయ భవన శంకుస్థాన

**సూర్యాపేట టౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

ఈ నెల15 న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంథాలయం లో గల పాత గ్రంథాలయ స్థలము లో నూతనముగా జిల్లా గ్రంథాలయ భవనం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు తెలిపారు. మంగళ వారం జిల్లా గ్రంథాలయ లో శంకుస్థాపన జరుగు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ సుమారు ఒక కోటి 50 లక్షల వ్యయంతో సుమారు 700 గజాల స్థలం లో కమ్యూనిటీ హాల్,కార్యాలయం, గ్రంథాల పుస్తక స్టోరేజ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాఠకులు, ప్రజలు, కవులు కళాకారులు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరియన్స్ శ్యాంసుందర్ రెడ్డి, రంగారావు, భాస్కర్, కిషోర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కర్నాటి కిషన్, ప్రస్తుత అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బండారు రాజా, కోశాధికారి చల్లా లక్షీ మ్రకాంత్, ఉపాధ్యక్షులు తప్పీ గాంధీ, కక్కిరేణి చంద్రశేఖర్, కొత్త మల్లికార్జున్ ,పేరూరి అశోక్, పర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాకోళపు రాము తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

**తిరుమలగిరి ఆగస్టు 12 ప్రభాతవార్త.**



అధిక వర్షం కారణంగా తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా సంబంధిత శాఖలు సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం రాత్రి తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో 180 మి మి ల ఆకస్మిక వర్షం కురవటం వల్ల గ్రామంలోని వరద ప్రభావిత లోతట్టు ప్రాంతమైన 12 వ వార్డు లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళ వారం పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వలిగొండతొర్రూరు జాతీయ రహదారి (193) తొండ గ్రామం వద్ద కమ్మంకుంట చెరువు కి వరద నీరు వెళ్లేందుకు కడుతున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. వరద నీరు చెరువులోకి వెళ్లేలా ఎక్కువ మిషనరిని ఉపయోగించి అడ్డంకులను తొలగించాలని, అలాగే సర్వీస్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. వరద ప్రభావానికి గురైన యల్లావుల సోమయ్య,వేల్పుగుండా యాదమ్మ, పోతరాజు వెంకన్న,బండ్ల సురేందర్...., తదితరుల ఇండ్లకు వెళ్లి వరద నీటి వల్ల తడిసిన ఇంటి సామాగ్రి ని పరిశీలించి మధ్యాహ్నం,సాయంత్రం భోజనం ఏర్పాటు చేస్తామని,ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని,అవసరాలకు నీరు సరఫరా చేస్తామని ప్రజలకి ధైర్యాన్ని ఇచ్చారు. మిషన్ భగీరద పైపులు పరిశుభ్రం చేసి పరీక్షి ంచిన తర్వాతనే ప్రజలకి త్రాగునీరు అందించాలని, అప్పటివరకు ట్యాంకర్ల ద్వారా త్రాగు నీరు సరఫరా చేయాలని ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

# పాఠశాలల అభివృద్ధికి దాతలే దిక్సూచి

**.మోతె ఆగస్టు 12 ప్రభాత వార్త.**

.ప్రభుత్వ తోడ్పాటుతో పాటు దాతల సహకారం ఎనలేనిదని, పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని ఎంఈఓ గోపాలరావు అన్నారు. మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జూలకంటి జాహ్నవి జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు జూలకంటి కరుణాకర్ రెడ్డి స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ . 20 వేలు విలువ గల నేమ్ బోర్డును బహూకరించారు. మంగళవారం ఎంఈఓ, దాత బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. సర్కారు బడులకు దాతల సహకారం అభినందనీయమని,ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సంవత్సరం పాఠశాలలో 25 మంది అదనంగా చేరడం గర్వకారణమన్నారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను కొనియాడారు. అనంతరం దాతలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్షీ మ్రకాంతమ్మ,



ఉపాధ్యాయులు యాదయ్య,గణిత,పాఠశాల చైర్మన్ అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

**మోతె .. ఆగస్టు 12 ప్రభాత వార్త..**



నాటిన ప్రతి మొక్కకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని జడ్పీ సీఈఓ అప్పారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్, నూతన అంగన్వాడీ, గ్రామ పంచాయతీ కార్యాలయమును పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకం తోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేసి గ్రామాలకు ఇచ్చిన టార్గెట్ ను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల వారీగా ఎన్ని మొక్కలు నాటడం జరిగిందని ఫీల్డ్ అసిస్టెంట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ లో వర్క్ ఎస్టిమేషన్ వేసి పనులు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు ఏపీ ఓ నగేష్, ఈసీ శ్రీహరి, టి ఏ ఉమ్లనాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉన్నారు.

## భారతదేశం నుండి బహుళ జాతి కంపెనీలు వైదొలగాలి



**. సూర్యాపేట టౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఈ దేశాన్ని వదిలి వెళ్లాలని క్విట్ ఇండియా ఉద్యమం గాంధీజీ నాయకత్వంలో చేసి 83 ఏళ్ళు అవుతున్న సందర్భంగా ఆ పోరాటస్పూర్తితో నేడు ట్రంప్, మోడీ ల విధానాలను వ్యతిరేకిస్తూ పి.డి.ఎస్.యు పివైఎల్ ఆధ్వర్యంలో వారిద్దరి దిష్టిబొమ్మలను సూర్యాపేట కేంద్రంలో కొత్త బస్టాండ్ దగ్గర దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ నాగయ్య పాల్గొని మాట్లాడుతూ, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వాళ్లు 200 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించి ఈ దేశ సంపదను, వనరులను దోచుకెళ్ళి ఈ దేశ ప్రజలను అన్ని రకాలుగా పీడించి, దోపిడీ చేశారని దీనితో ప్రజలు విసికిపోయి ఈ దేశాన్ని బ్రిటిష్ వాళ్ళు ప్రత్యక్షంగా వదిలి వెళ్లాలని క్విట్ ఇండియా ఉద్యమం కొనసాగిందని ఆ పోరాట స్ఫూర్తితో నేడు విదేశీ బహుళ జాతి కంపెనీలు ఈ దేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్న నేపథ్యంలో బహుళ జాతి కంపెనీలు భారత్ నుండి వైదొలగాలనే డిమాండ్ తో బలమైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు. భారతదేశంలో విదేశీ బహుళ జాతి కంపెనీలైనా అమెజాన్, వాల్ మార్ట్, ఓలా, ఉబర్, సింగ్వి , మోనో లాంటి సంస్థలు ఆహారం నుండి అన్ని రకాల వస్తువుల వరకు విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నాయని దీనికి ఈ దేశ కార్పొరేట్ సంస్థలు దళారీలుగా వ్యవహరిస్తూ న్నారని అన్నారు. వ్యవసాయ రంగంపై పట్టు సాధించడానికి ఆ కంపెనీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని దీనికి మోడీ తొత్తుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నాడని విమర్శించారు. భారతదేశ ఎగుమతి వస్తువులపై 25!! సుంకం విధిస్తూ ట్రంప్ నిర్ణయించడం మనదేశ పరస్పర వాణిజ్య ఒప్పందాలను తిరస్కరించడమేనని, ప్రతీకార స్వేచ్ఛ వాణిజ్యాన్ని కొనసాగించడం సరికాదు అన్నారు


## స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు క్రీడలు

**తిరుమలగిరి ఆగస్టు 12 ప్రభాతవార్త**

తిరుమలగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం నాడు క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మృత్యుంజయ మాట్లాడుతూ క్రీడల వలన శారీరక ,మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ తో పాటుగా సీనియర్ ఉపన్యాసకులు బాల్త శ్రీనివాస్ గుండగాని శ్రీనివాస్ విద్యార్థులతో కలిసి ఆటలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఉపన్యాసకులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సంకల్ప నిదర్శనం

***అడ్డగూడూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త:***



ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల యెడల ఒక సంకల్ప నిదర్శనమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం తన స్వగ్రామం ధర్మారంలోని చెక్ డ్యాంలోని నీటిని పరిశీలించి చెక్ డ్యాం పొంగిపొర్లుతుండడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం, గత ఎమ్మెల్యే చెక్ డ్యాం నిర్మాణం చేయకుండా ఆగమాగం చేసి ఇసుక తరలించడానికి ప్రయత్నం చేశారని అన్నారు. ఈ ప్రాంత వాసిని కనుక ఈ గడ్డ స్థితిగతులు తెలిసిన నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన వెంటనే రూ.32 కోట్లతో 6చెక్ డ్యాముల నిర్మాణ పనులను పూర్తి చేయిస్తే దాదాపు 20 నుండి 30 వేల ఎకరాల వరకు సాగవుతుందన్నారు. చెక్ డ్యాములు లేకుంటే యాసంగి మొత్తం ఎడారిగా మారి రైతులందరూ వలస వెళ్లేవారన్నారు. రైతు భరోసా కింద 9రోజులలో 9వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. 21లక్షల కోట్ల రూపాయలు 26 లక్షల మందికి రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. పల్లెల్లో ప్రజలందరికీ సన్న బియ్యం అందుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇండ్లు వచ్చాయన్నారు. మొదటి మొదటిధపాలో 3500 ఇందిరమ్మ మంజూరయ్యాయని, అదనంగా 2వేల ఇండ్లు కేటాయించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరినట్లు వారు కూడా సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమమే తొలిప్రాధాన్యమని, అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మిత్రులందరికీ కలిసికట్టుగా పనిచేస్తున్నారన్నారు.

## ట్రంప్ కు మోడీ దాసోహం కావొద్దు

***బీబీనగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:***



అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని, ట్రంప్ కు దేశ ప్రధాని మోడీ దాసోహం కావొద్దని, ట్రంప్ బెదిరింపులకు లొంగొద్దని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి గారి 73 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే వామపక్ష రాజకీయాలకు ఆకర్షితులై ఎస్ఎఫ్ఐ లో చేరి ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో యూనివర్సిటీ అధ్యక్షుడిగా, ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులుగా, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యులుగా, అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా అంచలంచెలుగా బాధ్యతలు నిర్వహించిన మార్క్సిస్టు మేధావి అని కొనియాడారు. సామ్రాజ్యవాదం విషయంలో, మతోన్మాదం విషయంలో మార్క్సిస్టు సిద్ధాంతాన్ని మన దేశానికి అనువయింప చేస్తూ దిశ, దశను నిర్దేశించారని అన్నారు. .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్, పొట్ట యాదమ్మ, బండారు శ్రీరాములు, నోముల ఎల్లారెడ్డి, లింగాల బాలయ్య, తోకల రఘుపతి, పర్వతం తిరుమలేశ, పొన్న మల్లేశ, పిన్నీటి రాజేష్, పాశం మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష ఎంపీల అరెస్ట్ పట్ల నిరసనలు ర్యాలీ

***భువనగిరి రూరల్ ఆగస్టు 12 ప్రభాతవార్త:***

బిజెపి అరాచక పాలన కొనసాగిస్తూ ప్రతిపక్ష ఎంపీలను అరెస్టు చేయడం ప్రజాస్వామి కమని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు శాంతియుత నిరసన, ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.. దీనికి బిజెపి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఆవేసి చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, నాయకులు ఎండి హాతర్, జిల్లా జనరల్ సెక్రెటరి ఎండి మజార్, కౌన్సిలర్లు పడిగెల ప్రదీప్, వడిచర్ల కృష్ణ యాదవ్, రిటైర్డ్ ఎంఈఓ బండారు రవి వర్ధన్, జిల్లా లీగల్ సేల్ అధ్యక్షులు నిషాంగి విద్యాసాగర్, నాకోటి రాము, సిరికొండ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఉపాధి పథకాన్ని నిర్వహించాలి



***భువనగిరి ,ఆగస్టు 12 ప్రభాతవార్త:***

కూలీలకు అందుబాటులో చేతినిండా పనులు కల్పించి ఉపాధి హామీ పథకాన్ని పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో కలెక్టర్ సమావేశ మందిరములో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో ఇటీవల నూతనముగా ప్రవేశపెట్టిన సాంకేతిక విధానములు మొబైల్ అప్ ద్వారా ఆన్ లైన్ లో పొందు పరచుటకు సంభందించిన జియో ఫెన్సింగ్, జియో రిఫరెన్స్, నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా పేస్ అంతేంటికేషన్ అప్ లో హాజరు నమోదు గురించి,ఇ ఎం బి సెక్యూర్ , యుక్తదార అంశములపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విధానము ల వలన పూర్తీ పారదర్శకత ఉంటదని, ఇవి అన్ని క్షేత్ర స్థాయిలో అమలు కావాలని , ఉపాధి హామీ పని వారికి రూ. 307/ వేతనము వచ్చేల పని చేయించాలని ,మేటేరియల్ కంపోనేంట్ క్రింద మంజూరి ఇచ్చిన పశువుల పాక, గొర్రెల షెడ్డు, కోళ్ల షెడ్, నాడెప్ కంపోస్ట్ పనులను , చెక్ డ్యామ్ లను త్వరలో ప్రారంభించుటకు సమాయత్తం కావాలన్నారు.. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగముగా ప్రతి గ్రామములో 30 ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని ,ఈ విధముగా జిల్లా మొత్తం 12810 పూర్తీ చేయాలని, అదేవిదముగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలన్నారు . అదేవిదముగా హర్ ఘర్ తిరంగా – హర్ ఘర్ స్వచ్ఛతా కార్యక్రమమునకు సంభందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమము లో వీదులను, ప్రభుత్వ కార్యాలయములు , కమ్యూనిటీ హాల్, గ్రంథాలయాలు, స్కూళ్లు, కాలేజీలు, ఆసుపత్రులు, క్రీడా మైదానాలు, మార్కెట్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు శుబ్ర పరుచవలెను , స్వచ్ఛతా ప్రతిజ్ఞ నిర్వహించాలన్నారు .. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల భాస్కర్ రావు మాట్లాడుతూవనమహోత్సవములో భాగముగా కేటాయించిన లక్ష్యమును పూర్తి చెయ్యాలని,అమృత్ సరోవర్ చెరువుల వద్ద ఆగస్టు 15 వ తేదీన జెండా వందన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించినారు.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి. నాగిరెడ్డి మాట్లాడుతూ, పూర్తి అయిన పని నివేదిక లు ఆన్ లైన్ లో ఎంట్రీ చేయవలసినవి పూర్తి చెయ్యాలన్నారు.

## టైర్ల కంపెనీ మూసివేయాలి

***బొమ్మలరామారం ఆగస్టు 13 ప్రభాతవార్త :***

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని రంగాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న మూడు టైర్ల కంపెనీలను మూసివేయాలని భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్ద మడుగు రాజేష్ పైలట్ మంగళవారం తాసిల్దార్ శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ విచ్చలవిడిగా టైర్లను రీసైకిలింగ్ పేరుతో బాయిలర్ ద్వారా కాల్చి పొగను బొమ్మలరామారం మండల ప్రజల వైపు వదలడం ద్వారా తీవ్ర అనారోగ్యాలకు గురవుతూ శ్వాసకోశవాదులుతో ఇబ్బంది పడుతున్నారని ఇట్టి టైర్ల కంపెనీ లను వెంటనే మూసి వేయాలని ఆయన అన్నారు. మూసి వేయ^కపోతే అధిష్టానంతో కొట్లాడి ధర్నా చేసి మూసివేసే వరకు పోరాడుతామని హెచ్చరించాం






## హిందూ దేవాలయాల కూల్చివేతకు కాంగ్రెస్ సర్కార్ కుట్ర

***సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త***



హిందూ దేవాలయాలను కూల్చి వేయడంతో పాటు హిందూ ధర్మాన్ని నాశనం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పాలని బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు హెచ్చరించారు. బంజరాహిల్స్ లోని పెద్దమ్మ గుడికి వెళ్తున్న బిజెపి నాయకులను ముందస్తుగా మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ఎంఐఎంను సంతృప్తి పర్చడానికే కాంగ్రెస్ హిందూ దేవాలయాల కూల్చివేతను టార్గెట్‌గా పెట్టుకుందన్నారు. ప్రతి ఒక్కరు రాజకీయాలకు అతీతంగా ఏకమై హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం పాటుపడాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేస్తా

***సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త***



ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేస్తానని గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు. మంగళవారం పుట్టపాక గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు సరిపడ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురౌతున్నారని, ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయులను కేటాయించాలన్నారు. విద్యా వాలంటీర్‌ను నియమించి ఏడాది పాటు వేతనం అందిస్తామన్నారు. రానున్న ఆగస్టు 15ను పురస్కరించుకుని నిర్వహించే క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు వీరయ్య, గ్రామస్తులు దొంతగాని పెద్దులు, దంతగాని అమరేందర్, పిట్ట రాములు, గాజుల మహేష్, జోకు మహేష్, బోయిని మల్లేశం, ఈదుల విక్రమ్, పంకెర్ల వికాస్, ముంత సాయి, ముంత శ్రీశైలం, గాజుల సిద్దు, రాచకొండ గిరిబాబు, ఉపాధ్యాయులు అంతటి శ్రీను, విమల తదితరులున్నారు.

## ఆరోగ్య కేంద్రానికి వీల్ చైర్స్ అందజేత

***బీబీనగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:***

మండలంలోని కొండమడుగు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భువనగిరి రోటరీ క్లబ్ చైర్మన్ ఎం పల్ల బుచ్చిరెడ్డి ఏర్పాటుచేసిన 15 వేల విలువగల రెండు వీల్ చైర్లను అధ్యక్షులు పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి సమక్షంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రవణ్ కుమార్ కు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ రీజియన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఫకీరు కొండల్ రెడ్డి, కోశాధికారి బలుసుగురి యాదగిరి, డైరెక్టర్ ఎస్. పి ఉపేందర్ రావు, ల్యాబ్ అసిస్టెంట్ అంబటి నరసయ్య సిబ్బంది తరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రావణ మంగళ గౌరీ దేవి వ్రతం



సూర్యాపేట టౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రావణమాసం మంగళవారం సందర్భంగా మంగళ గౌరీ దేవి వ్రతం దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ గౌరీదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళ గౌరీ దేవి వ్రతాన్ని వీక్షి ంచారు. తదుపరి ఒకరికి నొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మండ్ల పల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, దేవాలయ అర్చకులు అశోక్ మిశ్రా దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

## రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండించిన. మార్కెట్ కమిటి చైర్ పర్సన్

తిరుమలగిరి ఆగస్టు 12 ప్రభాతవార్త. ప్రశ్నిస్తే కేసులా అడిగితే అక్రమ అరెస్టులా ఇది ప్రజాస్వామ్య దేశమా లేక రాచరికమా కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ అన్నారు ఎలక్షన్ కమిషన్ ఎందుకు డిజిటల్ డేటా ఇవ్వట్లేదు. నూతన ఓటర్ల కోసం వాడే ఫారం 6 ని వృద్ధుల కోసం ఎందుకు వాడుతున్నారని ఆమె ప్రశ్నించింది రాహుల్



సమాధానమివ్వని ఎలక్షన్ కమిషన్ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఎలక్షన్ కమిషన్ భారత రాజ్యాంగాన్ని లెక్క చేయకుండా, దొంగ ఓట్లతో అందలం ఎక్కుతున్న బీజేపీ పార్టీ.2024 లోక్ సభ ఎన్నికల్లో ఓట్ల గోల్ మాల్ చేసిన ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించడానికి వెళ్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే లను అరెస్టు చేయడం దుర్మార్గం. ఆమె అన్నారు 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల గోల్‌మాల్ జరిగిందని దీనిపై సమాధానం చెప్పాలని కాంగ్రెస్ అగ్రనేత, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఎలక్షన్ కమిషన్ ని ప్రశ్నించగా అక్రమ అరెస్టు చేయడం దారుణమని ఆమె అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించడం నేరమైందని, ప్రశ్నిస్తే కేసులు, అడిగితే అరెస్టులు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. అలాగే బిహార్‌లో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణపై కూడా అనుమానాలున్నాయని రాహుల్ ఆరోపించారని, తప్పు చేయనపుడు ఎలక్షన్ కమిషన్ ఎందుకు భయపడుతుంది అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును దొంగ ఓట్లతో మారుస్తూ గద్దెనెక్కుతున్న బీజేపీ పార్టీని గద్దె దించడమే లక్ష్యంగా ప్రజలందరూ ప్రశ్నించాలని కోరారు

## ఏ బి ఏ పి రాష్ట్ర కమిటీ సభ్యులుగా భూపతి శ్రీనివాస్ ఎన్నిక

సూర్యాపేట టౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ రాష్ట్ర కమిటీ సభ్యులు గా సూర్యాపేట పట్టణానికి చెందిన భూపతి శ్రీనివాస్ గురుస్వామి ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్టు రాష్ట్ర అధ్యక్షులు టి వి పుల్లంరాజు ప్రకటించారు.. ఇటీవల మంచిర్యాల జిల్లాలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశం లో కార్యవర్గం ను



ఎన్నుకున్నారు.భూపతి శ్రీనివాస్ గురుస్వామి అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ స్థాపించిన నాటినుండి సంస్థ లో పనిచేస్తూ మొదట బ్రాంచ్ అధ్యక్షులు గా, జిల్లా ప్రధాన కార్యదర్శి గా , జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు గా పనిచేశారు. సూర్యాపేట అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ ఉపాధ్యక్షులు గా జిల్లాలో పలు సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ధర్మాప్రచార సభ యొక్క ప్రతిష్ట ను ఇనుమడింప చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన జాతీయ అధ్యక్షులు, అయ్యప్ప దాస్, జాతీయ కార్యదర్శి బేతి తిర్మల్ రావు, టి వి పుల్లంరాజులు రాష్ట్ర కమిటీ సభ్యులు గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి నాకు అప్పగించిన బాధ్యతను అందరి సహకారంతో పనిచేసి సంస్థ అభివృద్ధి కి పాటు పడుతమన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ, జాతీయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ అరెస్టులు దురదృష్టకరం

మిర్యాలగూడ. ఆగస్టు 12 ప్రభాతవార్త



కాంగ్రెస్ పాలనలో హిందువులకు స్వేచ్ఛ లేదని బిజెపి మిర్యాలగూడ మండల అధ్యక్షులు జంగిలి రవికుమార్ యాదవ్ ఆరోపించారు. హిందూ సంఘాల పిలుపు మేరకు హైదరాబాద్ పెద్దమ్మగుడి దగ్గర మంగళవారం చేపట్టిన కుంకుమార్చనకు వెళ్ళకుండా బీజేపీ నాయకుల అరెస్ట్ ని ఆయన ఖండించారు. అరెస్టైన వారిలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు జంగిలి రవి కుమార్ యాదవ్, పల్లా శ్రీను.జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అంతటి వెంకన్నలు ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో హిందువులకు స్వేచ్ఛ లేదన్నారు.

## కస్తూరిబా గాంధీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.



తిరుమలగిరి /జాజిరెడ్డిగూడెం ఆగస్టు ప్రభాతవార్త. జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన ఆకస్మిక వర్షం వల్ల ఎల్లమ్మ కుంట చెరువులో నీరు పొంగి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ఆవరణం లోకి నీళ్ల చేరడం వల్ల విద్యార్థులకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, కేజీబీవి ఆవరణలోకి వచ్చిన నీరును బయటకి పంపించాలని, శానిటేషన్ పనులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అర్వపల్లి కేజీబీవి ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేజీబివి వద్ద గల ఎల్లమ్మ కుంట చెరువు నుండి నకిరేకల్ రోడ్డు వరకు కలియ తిరుగుతూ అధికారులకి పలు సూచనలు చేశారు. ఎల్లమ్మ కుంట చెరువు నుండి వరద నీరు నకిరేకల్ రోడ్డు లోని తీగల చెరువు, బతుకమ్మ కుంటకి అనుసంధానం చేసి వరద నీరు ఆగకుండా చూడాలని ఇరిగేషన్, జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, డి పి ఓ యాదగిరి, ఎంపిడిఓ గోపి, ఇరిగేషన్ ఏ ఈ హరి స్వరూప్, అధికారులు సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## బాధితులకు అన్నదానం.

తిరుమలగిరి ఆగస్టు 12 ప్రభాతవార్త. తిరుమలగిరి మండలంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు తొండ గ్రామంలో ఇళ్లల్లోకి నీళ్ళు చేరడంతో ప్రజలు నిత్యాశన వస్తువులు తడిసిపోవడంతో అన్నం వండుకోలేని పరిస్థితిలో ఉన్న వరద బాధితులకు తిరుమలగిరి మండల తాసిల్దార్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో తొండ గ్రామంలో వరద బాధితులకు. మంగళవారం నాడు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ అన్నదాన కార్యక్రమం రెండురోజులు పాటు ఉంటుందని వారు అన్నారు ఈ వరద బాధితులకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కాని మమ్మద్ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు



## పోక్సో కేసులో వ్యక్తికి 20 సంవత్సరాల జైలు శిక్ష

మిర్యాలగూడ. ఆగస్టు 12 ప్రభాతవార్త పోక్సో కేసులో అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన వ్యక్తి కోర్టు 20 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. అడవిదేవులపల్లి ఎస్ఐ వి.శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం ఏప్రిల్ 15, 2017న రాత్రి 8గంటలు సమయంలో మండల కేంద్రానికి చెందిన వీరంశెట్టి సాంబశివరావు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన 17 సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారం చేయగా అదే రోజు బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ జె.శివకుమార్ పోక్సో కేసు నమోదు చేయగా సీఐ జె.రవీందర్ పోక్సో కోర్ట్ చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో నల్లగొండ పోక్సో కోర్టు 23 మంది సాక్షులను విచారించగా మంగళవారం నిందితుడు వీరంశెట్టి సాంబశివరావు నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి అతనికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించగా బాధితురాలికి నష్టపరిహారం రూ.25వేలు అందించాలని తీర్పునిచ్చారు. ఈ కేసులో దర్యాప్తుకు సహకరించిన అప్పటి ఎస్ఐ జె.శివకుమార్, సీఐ జె.రవీందర్ తోపాటు ప్రస్తుత ఎస్ఐ వి.శేఖర్, రూరల్ సీఐ పీఎన్డీ ప్రసాద్, లైజన్ ఆఫీసర్ మల్లికార్జున్, నరేందర్, కోర్టు కానిస్టేబుల్ బి.సత్యనారాయణతోపాటు పీపీ రంజిత్ కుమార్లను డీఎస్పీ రాజశేఖర్ రాజు అభినందించారు.

## నేడు ఉచిత పశు వైద్య శిబిరం

మిర్యాలగూడ.ఆగస్టు 12 ప్రభాతవార్త మిర్యాలగూడ మండలం అలగడప గ్రామంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ మండల పశువైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గా రమాదేవి మంగళవారం తెలిపారు. ఈ శిబిరం లో అన్నిరకాల పశువులకు నట్టల నివారణమందుల పంపిణీ సహా గర్భస్త పరీక్షలు నిర్వహించనున్నమని, పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలి



మిర్యాలగూడ. ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని మిర్యాలగూడ రూరల్ సీఐ పీ ఎన్ డీ ప్రసాద్ అన్నారు. మంగళవారం పోలీసు జాగృతి కళాబృందం ప్రతినిధులతో కలిసి మిర్యాలగూడ మండలం కిష్టాపురం. గూడూరు గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాలు, వాటి నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై లక్ష్మయ్య, నల్గొండ డి టీ ఆర్ బీ కేఎం రాజు, జాగృతి కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ హుసేన్, డాక్టర్ సైదులు, స్వప్న తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో స్వల్పఅంతరాయం

. త్రిపురారం.ప్రభాతవార్త: మండలంలోని కామారెడ్డి గూడెం 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రంలో ప్రస్తుతం ఉన్న విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పెంచడంలో జరుగుతున్న పనుల్లో భాగంగా బుధవారం ఆ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు మండల విద్యుత్ ఏఈ అ దావత్ బాలు



తెలిపారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆ ఉప కేంద్రంలో ఓవర్ లోడ్ కారణంగా విద్యుత్ సరఫరా లో తరచూ అంతరాయం ఏర్పడుతున్నందున వినియోగ సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఉన్న పవర్ ట్రాన్స్ఫారం సామర్థ్యాన్ని 5లీజుతి నుండి8లీజుతి పెంచేందుకు జరుగుతున్న పనులకు విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఆ ఉప కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల లో అన్ని రకాల వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించి మెరుగైన విద్యుత్ సేవలు పొందాలన్నారు.

# పారదర్శకంగా ఉపాధి పథకాన్ని నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు



**భువనగిరి ,ఆగస్టు 12 ప్రభాతవార్త:**
కూలీలకు అందుబాటులో చేతినిండా పనులు కల్పించి ఉపాధి హామీ పథకాన్ని పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో కలెక్టర్ సమావేశ మందిరములో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో ఇటీవల నూతనముగా ప్రవేశపెట్టిన సాంకేతిక విధానములు మొబైల్ అప్ ద్వారా ఆన్ లైన్ లో పొందు పరచుటకు సంభందించిన జియో ఫెన్సింగ్, జియో రిఫరెన్స్, నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా పేస్ అంతేంటికేషన్ అప్ లో హాజరు నమోదు గురించి,ఇ ఎం బి సెక్యూర్ , యుక్తదార అంశములపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విధానము ల వలన పూర్తీ పారదర్శకత ఉంటదని, ఇవి అన్ని క్షేత్ర స్తాయిలో అమలు కావాలని , ఉపాధి హామీ పని వారికి రూ. 307/ వేతనము వచ్చేల పని చేయించాలని ,మేటేరియల్ కంపోనేంట్ క్రింద మంజూరి ఇచ్చిన పశువుల పాక, గొర్రెల షెడ్డు, కోళ్ల షెడ్, నాడెప్ కంపోస్ట్ పనులను , చెక్ డ్యామ్ లను త్వరలో ప్రారంభించుటకు సమాయత్తం కావాలన్నారు.. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగముగా ప్రతి గ్రామములో 30 ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని ,ఈ విధముగా జిల్లా మొత్తం 12810 పూర్తీ చేయాలని, అదేవిదముగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలన్నారు . అదేవిదముగా హర్ ఘర్ తిరంగా – హర్ ఘర్ స్వచ్ఛతా కార్యక్రమమునకు సంభందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమము లో వీదులను, ప్రభుత్వ కార్యాలయములు , కమ్యూనిటీ హాల్, గ్రంథాలయాలు, స్కూళ్లు, కాలేజీలు, ఆసుపత్రులు, క్రీడా మైదానాలు, మార్కెట్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు శుభ్ర పరుచవలెను , స్వచ్ఛతా ప్రతిజ్ఞ నిర్వహించాలన్నారు .. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల భాస్కర్ రావు మాట్లాడుతూవనమహోత్సవములో భాగముగా కేటాయించిన లక్ష్యమును పూర్తి చెయ్యాలని,అమృత్ సరోవర్ చెరువుల వద్ద ఆగస్టు 15 వ తేదీన జెండా వందన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించినారు.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి. నాగిరెడ్డి మాట్లాడుతూ, పూర్తి అయిన పని నివేదిక లు ఆన్ లైన్ లో ఎంట్రీ చేయవలసినవి పూర్తి చెయ్యాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు డి. ఆర్. డి. ఓ సురేష్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ మందడి ఉపేందర్ రెడ్డి , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్లు , అధికారులు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్ లు పాల్గొన్నారు

# అన్నదమ్ములం ఇద్దరం సమర్ధులమే.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి..

**ఇద్దరు అన్నదమ్ములం ఉన్నామని పార్టీలోకి తీసుకొని హామీ ఇచ్చినప్పుడు తెలియదా..?**

**పార్లమెంట్ ఎన్నికల్లో రెండవసారి ప్రామిస్ చేసినప్పుడు మేమిద్దరరం ఉన్నామని తెలియదా..?**

**ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు లేరా..?**

**ఇచ్చిన మాట ప్రకారం ఆలస్యమైన ఓపికతో ఉంటున్న**

**సమీకరణకు అడ్డుపడేదెవరు..**

**అంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**



**మునుగోడు ఆగస్టు 12 ప్రభాతవార్త**
ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్ధులమేనని.. ఇద్దరం గట్టి వాళ్ళమే.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మండల పరిధిలోని ఎలగలగూడెంలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నామని అన్నారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని రెండవసారి ప్రామిస్ చేసినప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నామని ప్రశ్నించారు. ఒడ్డు దాటి వరకు ఓడ మల్లయ్య.. ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉందన్నారు. 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారుగా.. మరి నల్గొండ జిల్లాలో 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న ముగ్గురు మంత్రులు ఉండడం తప్పేంటని ఆవేదన వ్యక్తం చేశారు.మునుగోడు ప్రజలకు అన్యాయం జరుగుతే అది రాజగోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టే అన్నారు. నాకు అన్యాయం జరిగిన పర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని గత ప్రభుత్వానికి చెప్పిన.. ఇప్పుడు కూడా చెప్తున్నా అన్నారు. మీరు మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం ఇవ్వండి.. కానీ అప్పటివరకు మునుగోడు అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా ఆపొద్దన్నారు. ఈ ప్రాంతానికి అన్యాయం చేయొద్దు మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని అన్నారు. భువనగిరి పార్లమెంట్ నుండి ఎంపీగా పనిచేశాను, నల్గొండ జిల్లాకు ఎమ్మెల్సీగా పనిచేశాను, నల్గొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేస్తున్నాను.. మునుగోడు నియోజకవర్గం వెనుకబడి ఉంది అందుకు నిధులు సహకరించండి అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి పోతే పేదోడికి న్యాయం జరగాలి కానీ ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేటు పాఠశాలలు పేదోడి రక్తం తాగుతున్నాయన్నారు. పేదవాళ్లకు అండగా ఉండాలనే నేను కష్టపడుతున్నా.. ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చిన మునుగోడు ప్రజల కోసమే.. నా కోసం కాదన్నారు. ఇస్తామన్న మాట ఆలస్యమైంది సమీకరణలు కుదరటం లేదంటున్నారు.. ఎందుకు కుదరటం లేదు.. అసలు అడ్డుపడుతున్నది ఎవరు అని ప్రశ్నించారు. ఆలస్యమైన ఓపికతో ఉంటున్న ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు.



## పేదల సంక్షేమానికి పెద్దపీట

### ప్రభుత్వ విప్

**ఆలేరు ఆగస్టు 12 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది. పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తోందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కేసీఆర్ ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చెశారు. ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇంటి నమూనా ఇల్లును ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గరీబోళ్ల ప్రభుత్వమని, వారి కోసమే ఎన్నికల్ల హామీలలో ఇచ్చిన విదంగా రేషన్ కార్డు లను అందిస్తున్నామని,గుడు లేనివారికి ఇల్లు ఇవ్వాలని ఉద్దేశంతో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. కొల్లూరు గ్రామాన్ని దత్తత తీసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, పరునంది భాస్కర్, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, దశరథ, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వరరాజు, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, మండల అధ్యక్షులు గ్యాదపాక దీప,ఏ ఎం సి డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు

## చాడ గ్రామంలో దాతల సేవలు అభినందనీయం

### జిల్లా విద్యాశాఖ అధికారి కె.సత్యనారాయణ

**మోటకొండూర్ ఆగస్టు 12 ప్రభాతవార్త**



మండల పరిధిలోని చాడ గ్రామంలో దాతల సేవలు అభినందనీయం అని జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ అన్నారు చాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ 120 జతల స్పోర్ట్స్ యూనిఫామ్ ను చాడ గ్రామానికి చెందిన అనంతుల సునీల్ రెడ్డి , అలాగే పాఠశాల భద్రత కోసం పాఠశాలలో సి సి కెమెరాలను అదే గ్రామానికి చెందిన గుర్రాల రమేష్ పాఠశాలలో ఏర్పాటు చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు. బాల గంగాధర్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ యూని ఫామ్ ల డిస్ట్రిబ్యూషన్, సీసీ కెమెరాల ఆవిష్కరణ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా జిల్లా విద్యాశాఖ అధికారి కె.సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ చాడ గ్రామంలోని విద్యార్థులు ఈ దాతల సేవలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె రఘురాం రెడ్డి రిటైర్డ్ జిహెచ్ఎం పైళ్ళ యాది రెడ్డి, జక్క యాదిరెడ్డి, జక్క మల్లారెడ్డి , ఆకుల శ్రీనివాస్, అబ్రహం, వెంకటేష్, సత్యనా రాయణ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులు, గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.